


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
నవంబర్ 9, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-

## 12న రామగుండానికి ప్రధాని

**అక్కడ ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ దూరం!**

**ఎప్పుడో ఉత్పత్తి ప్రారంభించిన ఫ్యాక్టరీని ఇప్పుడు ప్రారంభించడం ఏమిటని టీఆర్ఎస్ అభ్యంతరం**

**గొంతు కలుపుతున్న వామపక్షాలు, విద్యార్థి సంఘాలు ఎమ్మార్పీఎస్, కార్మిక సంఘాలు కూడా మండిపాటు**

**స్థానికులకే 95 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్**

**ప్రధాని పర్యటనను అడ్డుకుంటామని ప్రకటన**




హైదరాబాద్: బీజేపీ, టీఆర్ఎస్ మధ్య మరో రగడ రాజుకుంది. ఈనెల 12న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపట్టనున్న రామగుండం పర్యటన చుట్టూ రాజకీయం అల్లుకుంటోంది. ఇప్పటికే ఉత్పత్తి ప్రారంభించిన కర్మాగారాన్ని ఇప్పుడు ప్రధాని ప్రారంభించడం ఏమిటంటూ టీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఆ పార్టీతో వామపక్షాలు, విద్యార్థి సంఘాలు గొంతు కలుపుతున్నాయి. రామగుండం ఎరువుల కర్మాగారంలో స్థానికులకే 95 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రధాని పర్యటనను అడ్డుకుంటామని వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రకటించాయి. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అన్యాయం చేస్తోందని టీఆర్ఎస్ ఆరోపిస్తోంది. అప్పులు పుట్టనివ్వకుండా ఆంక్షలు విధించడమే కాకుండా వడ్ల కొనుగోళ్లలో దోబూచులాడుతోందని మండిపడుతోంది. వివిధ పథకాల కింద రావాల్సిన నిధుల్లో కోతలు పెడుతోందని తప్పుబడుతోంది. ఎమ్మెల్యేల కొనుగోలుకు తెర తీసి, తమ ప్రభుత్వాన్ని కూలగొట్టే ప్రయత్నం చేసిందని మండిపడుతోంది. రామగుండం ఎరువుల కర్మాగారం ఇదివరకే ప్రారంభమైందని, ఇప్పటికే ఉత్పత్తి చేస్తోందని, అలాంటి కర్మాగారాన్ని మళ్లీ ప్రారంభించడమేమిటని సీపీఎం ప్రశ్నిస్తోంది. అలాగే, కర్మాగారంలో స్థానికులకు 95 శాతం ఉద్యోగాలు కల్పించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు టీఆర్ఎస్ విద్యార్థి విభాగం, ఏఐఎసఎఫ్, ఎస్ఎఫఐ వంటి విద్యార్థి సంఘాలు రంగంలోకి దిగాయి. ఉద్యోగాల సంగతిని తేల్చాకే ప్రధాన మంత్రి ఇక్కడ అడుగు పెట్టాలని, లేకపోతే అడ్డుకుంటామని హెచ్చరించాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యువతకు అన్యాయం చేస్తోందని, ఉద్యోగాలను భర్తీ చేయడం లేదని, రైల్వే శాఖలో లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా భర్తీ చేయడం లేదని, వాటికి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చిన తర్వాతే మోదీ రావాలని డిమాండ్ చేస్తున్నాయి. తాజాగా, కార్మిక, ఇతర కుల సంఘాలు కూడా మోదీ పర్యటనపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. మాదిగల చిరకాల న్యాయబద్ధ కోర్కెైన ఎస్సీ వర్గీకరణ చేయకుండా తమను మోసగించి నట్టేట ముంచిన ప్రధాని మోదీ రామగుండానికి వస్తే అక్కడ రణరంగంగా మారుతుందని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ హెచ్చరించారు. అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామంటూ బీజేపీ మోసం చేసిందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగిస్తూ వాటిలో రిజర్వేషన్ విధానాన్ని ఎత్తేస్తోందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను అభివృద్ధికి దూరం చేస్తోందని విమర్శించారు. దళిత వ్యతిరేకి మోదీ ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ రాకను వ్యతిరేకిస్తూ ఈనెల 12న రాష్ట్రవ్యాప్తంగా నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల నాయకులు చెప్పారు. ఈనెల పదిలోపు ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షిస్తామని ప్రకటించిన తర్వాతే రాష్ట్రానికి రావాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్కేవీ, సీఐటీయూ, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, ఐఎన్టీయూసీ కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశంలో కార్మిక సంఘం నేతలు మాట్లాడారు. టీఆర్ఎసకేవీ అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్,

(మిగతా 3వ పేజీలో)




యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి భక్తుల సందడి కార్తీక పౌర్ణమి సందర్భంగా తెలంగాణలోని అనేక జిల్లాల నుంచి విశేష భక్తజనం లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి విచ్చేశారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో వెలుగుల తో నింపారు. - యాదాద్రి, వార్త మిర్రర్







**ఆర్టీసీ యూనియన్ల నేతలతో మంత్రి కేటీఆర్ భేటీ**






# మునుగోడు ప్రజలకు రుణపడి ఉంటా: మాజీ జెడ్పిటిసీ బొల్లా శివశంకర్



రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 08 : మునుగోడు ప్రజలు అందించిన అరుదైన అద్భుత విజయం మొత్తం దేశాన్నే చైతన్య పరిచేవిధంగా ఉన్నదని అఖిల భారత పద్మశాలి రాజకీయ కమిటీ అధ్యక్షులు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ జెడ్ పి టి సి బొల్లా శివశంకర్ అన్నారు మునుగోడు ఎలక్షన్లలో నాతో పాటు పనిచేసిన పలు సంఘాల నాయకులకు రాష్ట్ర జిల్లా మండల నాయకులకు ముఖ్యంగా నాకు సహకరించిన పద్మశాలి సంఘాల నాయకులకు నా వెంటే ఉండి పని చేసిన టిఆర్ఎస్ కార్యకర్తలకు మునుగోడ్ ఓటర్లకు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపారు నేడు మీరు అప్రకటిత ఎమర్జెన్సీ నీ కొనసాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ దేశ ప్రజల ధన ప్రాణ మానాలను దోచి దిగ్గజ వ్యాపారులకు దోచిపెట్టజూస్తున్న భాజపా కు తగిన గుణపాఠమే చెప్పారు కాంగ్రెస్ నుండి గెలిచిన రెడ్డి మునుగోడు అభివృద్ధికే నా రాజీనామా కెసిఆర్ పై యుద్ధానికే నా రాజీనామా అన్నారు. చేరింది భాజపలో ఇంగితం లేని మాటలు ప్రతీ పలుకు వెనుక ఒక కరుడు గట్టిన స్వార్థం ప్రజా ద్రోహం ఉంటుందని తెలుసుకున్నాం. ద్రోహ చింతన గలవారికి మనోశుద్ధి జరిపిన మీ తెగువ కొనియాడ దగింది. ఈ విజయాన్ని అందించడానికి అహర్నిశలు శ్రమించిన ప్రగతి కాముకులకు శత సహస్ర వందనాలు యావద్దేశ రక్షణకై కెసిఆర్ వజ్రాయుధమిచ్చి ఆశీర్వదించారు నేడు దేశంలో ప్రతీ చర్చా వేదికపై తెలంగాణ సారథి కెసిఆర్ ధైర్య సాహసాలను పోగడుతూనే ఉన్నారు రేపు తెలంగాణ అభివృద్ధి నమూనాను యావద్దేశనికి అమలు పరిచి ప్రపంచ ప్రథమ స్థానం లో భారత్ ను నిలుపాలని పెద్ద సార్ కెసిఆర్ ను ప్రజలందరి తరపున వినమ్రంగా వేడుకుంటున్నాను

# అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు

## దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 08 : ఈ రోజు ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో దాదాపు 4 కోట్ల 94 లక్షల రూపాయల వ్యయంతో పలు కాలనీల యందు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. సరస్వతి నగర్ కాలనీ యందు దాదాపు 90.50 లక్షల వ్యయంతో సీ.సీ.రోడ్డు పనులకు,సరస్వతి నగర్ నందు దాదాపు 1కోటి 87 లక్షల రూపాయల వ్యయంతో బాక్స్ డ్రైన్స్ పనులకు,శ్రీ రామ్ నగర్ కాలనీ నందు 33.00 లక్షల రూపాయల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు, జడ్జెస్ కాలనీ నందు 56 లక్షల రూపాయల వ్యయంతో సీ.సీ.రోడ్డు పనులకు,త్యాగరాయ కాలనీ నందు 61 లక్షల రూపాయల వ్యయంతో సీ.సీ. రోడ్డు పనులకు,ప్రగతి నగర్ నందు 43.80 లక్షల వ్యయంతో సీ.సీ.రోడ్డు పనులకు,పవన్ గిరి కాలనీ నందు 22.80 లక్షల రూపాయల వ్యయంతో సీ.సీ.రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఎన్నో ఏండ్ల నుంచి ప్రజలు ఎదుర్కొంటున్న రిజిస్ట్రేషన్ మరియు యూ.ఎల్.సీ. సమస్యలను పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేయడం జరుగుతుందని అన్నారు. అట్టి పనుల్లో భాగంగా అధికారులకు మీ యొక్క సహాయ,సహకారాలు అందించాలని, నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి,మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి,మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు జగదీశ్ యాదవ్ మల్లీశ్వరి కోసనం వెంకట్ రెడ్డి,యాదగిరి,రామాచారి విజయ్ భాస్కర్ రెడ్డి,అశోక్ యాదవ్ ఆనంద్ కుమార్ యాదవ్ మరియు స్థానిక తెరాస నాయకులు వివిధ కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముద్విన్‌లో ఆమనగల్లో ఇసుక మాఫియా దందా

**పట్టించుకోని అధికారులు .. భూమిని చీలుస్తూ పాడు చేస్తున్న వైనం**

**ముద్విన్ లో ఆమనగల్లో రాత్రి పగలు తేడాలేకుండా ఇసుక దందా వైనం**



కడ్తాల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 8 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలంలో కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామంలో వాగులో 8 కి పైగా ఇసుక ఫిల్టర్ తో ఆమనగల్ లో మూడుకు పైగా ఇసుక ఫిల్టర్లతో ఇసుక దందా నడిపిస్తున్న గ్యాంగ్ వారిని ఎవరు అడగలేదని అడ్డగోలుగా ట్రాక్టర్లతో రాత్రి పగలు తేడాలేకుండా భూమిని తవ్వుతూ మట్టిని ఇసుకాగ మారుస్తూ దందా సాగిస్తున్నారు అడిగేవాలే లేరా వాళ్ళ ఇష్టం వచ్చినట్టు భూమిని తవ్వుతూ పోతున్నారు అయిన వాళ్ళ ఇసుక దందా నీ అపమని ఇదివరకే న్యూస్ రాసము అయిన అధికారులు ఏం తోచనంటు ఉంటున్నారు ఇపటికైన వాళ్ళ జేసిబి లు టాక్టర్ ల పై కటినమైన చర్య తీసుకోవాల్సిందిగా కోరుతు ఇది ఇలాగే వదిలేస్తే ఇంక్కా మనం పండీంచుకోవడనికి భూమి పనికిరాకుండా పోతుందని ఏం చేయడానికి మిగులదన్ని ముద్విన్ ఆమనగల్లు ప్రజలు యువకులు సైతం కొన్నియాడారు

# ఆలేరు నియోజకవర్గంలో గ్రామాల్లో ఉన్న సమస్యలు తెలుసుకుంటూ పర్యటిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య



యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు నియోజకవర్గంలో రాజపేట మండలం లోని పిట్టలగూడెం నమిలే గ్రామం పలు గ్రామాల్లో పర్యటించారు. బీర్ల అయిలయ్య గ్రామస్థులు మాట్లాడుతూ మాకు ఈ టీఆరెస్ ప్రభుత్వం వచ్చాక ఎలాంటి అభివృద్ధి జరగలేదని కనీసం మాకు రోడ్డు సౌకర్యం కూడా సరిగ్గలేదని అన్నారు...కాంగ్రెస్ ప్రభుత్వం లో చేపట్టిన అభివృద్ధి మాత్రమే కనపడుతుందని,ఇందిరమ్మ ఇళ్ల తప్ప,డబుల్ బెడ్రూమ్ ఇల్లులు నిర్మాణమ్ చేయలేదని,మాకు అభివృద్ధి జరుగుతుందని భావించి టీఆరెస్ పార్టీ కి ఓటు వేస్తే ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు.కరోన సమయంలో కూడా మాకు అనేక రకాలుగా సహాయం అందజేశారని, నియోజకవర్గంలో 4 అంబులెన్స్ లతో సేవ కార్యక్రమాలు చేస్తున్నారు కాబట్టి మా గ్రామ ప్రజలంతా కాంగ్రెస్ పార్టీవెంట,ఆలేరు లో ప్రజా సేవ చేస్తున్న బీర్ల అయిలయ్య వెంటే ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ మీ గ్రామానికి కావాల్సిన సదుపాయాలు కల్పింస్తామని తెలిపారు. మీకు కావాల్సిన రోడ్డు నిర్మాణమ్ లో కూడా నా వంతు కృషి ఉంటుందని తెలిపారు..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ రాష్టం,ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని గ్రామస్థులతో మాట్లాడిన బీర్ల అయిలయ్య

# ట్రాన్స్ పోర్ట్ యూనియన్ సిఐటీయూ రాష్ట్ర కార్యదర్శిగా కల్లూరి మల్లేశం ఎన్నిక



భువనగిరి నవంబర్8 వార్త మీర్రర్ : ఖమ్మంలో జరిగిన రాష్ట్ర 3వ మహాసభలో యాదాద్రి భువనగిరి జిల్లా నుండి రాష్ట్ర కార్యదర్శిగా కల్లూరి మల్లేశం తో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా యండి పాషా,రాష్ట్ర కమిటి సభ్యులుగా నానచర్ల రమేష్ వలిగొండ గుండాల బిక్షం రామన్నపేట గ్యార సురేష్ బీబీనగర్ లను ఎన్నుకోవడం జరిగిందని,రాష్ట్ర వ్యాప్తంగా 55 మందితో రాష్ట్ర కమిటీ,23 మందితో రాష్ట్ర ఆఫిస్ బేరర్స్ ను ఎన్నుకోవడం జరిగిందని కల్లూరి మల్లేశం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మహాసభలో కేంద్ర ప్రభుత్వం తిసుకువచ్చిన నూతన మోటార్ వాహన చట్టం రద్దు చేయాలని,యాదగిరిగుట్ట పైకి ఆటోలను అనుమతైనా ఇవ్వాలి లేదా 300 ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధైనా చూపించాలని,కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అర్టీసి ని రక్షించాలి-బడ్జెట్లో నిధులు కేటాయించాలని,ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మహాసభలో తిర్మాణాలు చేయడం జరిగిందని ఆ తిర్మాణాల అమలు కోసం కృషి చేస్తామని మల్లేశం తెలియజేశారు.



## యాదాద్రిలో కార్తీక సందడి..! విద్యుత్తు దీపాల వెలుగుల్లో యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం..!

యాదాద్రి వార్త మిర్రర్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి భక్తుల సందడి కార్తీక పౌర్ణమి సందర్భంగా తెలంగాణలోని అనేక జిల్లాల నుంచి విశేష భక్తజనం లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి విచ్చేశారు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో తెలుగులో నింపారు



## కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్‌ఎల్‌ఏ

రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 08 : కార్తీక పౌర్ణమి సందర్భంగా కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించిన ఎల్ బి నగర్ ఎంఎల్ఏ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తో పాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్



రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 08 : మునుగోడు లో భారీ మెజార్టీతో విజయం సాధించిన టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపును పురస్కరించుకొని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ భానోత్ సుజాత నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు మునుగోడు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం స్వీట్లు పంచి ఆనందాన్ని పంచుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## భారతీయం సహజ వస్తువుల నిలయాన్ని సందర్శించిన సర్పంచ్ సికీలామెట్ల శ్రీహరి

హయత్ నగర్ వార్త మిర్రర్ : హయత్ నగర్ లోని వివేకానంద మెడికల్ సెంటర్ లోని గో ఆధారిత సహజ వస్తువుల నిలయాన్ని సందర్శించిన జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికీలా మెట్ల శ్రీహరి పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ సహజ వస్తువులు ప్రజలకు అందుబాటులో ఉండడం చాలా గొప్పతనం అని ప్రజలు ప్రతి ఒక్కరూ గో ఆధారిత ప్రోడక్ట్ సాంప్రదాయ వస్తువులు వాడడం వలన కుటుంబ ఆరోగ్యంనీ కాపాడుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో గొల్లూరి గణేష్ సాగర్ అక్కెనపల్లి వీరయ్య తల్లెట్ల నర్సింగ్ సాగర్ పాల్గొన్నారు



## నాయి బ్రాహ్మణులకు ఆర్థిక సహాయం

మిర్యాలగూడ వార్తమిర్రర్ : మిర్యాలగూడ పట్టణంలోని సుందర్ నగర్ లోని నాయి బ్రాహ్మణ సంఘం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సర్వ సభ్యుల సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి అలగడప గిరిధర్ హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన తోటి నాయి బ్రాహ్మణలు అయినా మామిళ్ళ బిక్షం,సమ్మెట సైదులు, ఉప్పు నూతల సురేష్ చాలా రోజుల క్రితం అనారోగ్య బారిన పడి కుల వృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారు ఇప్పుడు కుల వృత్తి చేయలేని స్థితిలో ఉన్నందున నాయి బ్రాహ్మణ సర్వసభ్యులు అందరూ ఆర్థిక సహాయంతో ఇరవై రెండు వేల ఐదువందల రూపాయలను రాష్ట్ర కార్యదర్శి అయిన అలగడప గిరిధర్ సంఘం తరఫున సర్వసభ్యుల సమక్షంలో ఆర్థిక సహాయం చేయటం జరిగింది.మొత్తం 45వేల రూపాయలు వసూలు కాగా అట్టి డబ్బులను రాష్ట్ర కార్యదర్శి గారు ముగ్గురికి 15వేల చొప్పున మొత్తం 45వేల రూపాయలను ఇవ్వడం జరిగింది.అందజేసిన వారిలో గౌరవ అధ్యక్షులు జంపాల సత్యనారాయణ, జిల్లా నాయకులు కృష్ణమూర్తి, పట్టణ అధ్యక్షుడు రాయించు నరసింహ, పట్టణ కార్యదర్శి మేడిపల్లి సైదులు, పట్టణ కోశాధికారి రాచమల్ల వెంకన్న,సర్వ సభ్యులు పాల్గొన్నారు.



## జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల పై సమీక్ష సమావేశం

రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 08 : ఈరోజు తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఆయాచితం శ్రీధర్ అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి మరియు మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి లతో రంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయం, బడంగ్ పేట్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈనెల 14 వ తేదీ నుంచి ప్రారంభమయ్యే జాతీయ గ్రంథాలయ వారోత్సవాల నిర్వహణ గురించి చర్చించారు. వివిధ కారణాల వల్ల గత మూడు సంవత్సరాల నుంచి వారోత్సవాలు నిర్వహించలేక పోయినందున ఈసారి ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. మరియు వారోత్సవాల ప్రారంభ ఏర్పాట్లు, వారాంతం నిర్వహించాల్సిన కార్యక్రమాలు ముగింపు కార్యక్రమ ఏర్పాట్ల పై చర్చించారు ప్రజలకు గ్రంథాలయ సేవలు చేరువ చేయాలన్న కేసిఆర్ కేటిఆర్ ఆలోచనలకు అనుగుణంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి సలహాలతో కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సంస్థ కార్యదర్శి యం. మనోజ్ కుమార్ మరియు మేడ్చల్ జిల్లా సంస్థ కార్యదర్శి పి. సురేష్ బాబు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని వేములపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ జాఢీ శ్రీధర్ కథనం ప్రకారం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని వేములపల్లి గ్రామానికి చెందిన మేకల రాజబాబు 35 గ్రామంలో తన ఇంటి ప్రక్కనే కొత్తగా మరో బిల్డింగు నిర్మాణాన్ని చేపట్టాడు. కాగా మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో బిల్డింగుకు వాటర్ క్యూరింగ్ చేస్తున్న క్రమంలో..బిల్డింగ్ రూమ్ లోపల ఉన్న ట్యూబ్ లైట్ కి విద్యుత్ సరఫరా అవుతుండగా ఆ వైరును తాకడంతో..మృతుడు రాజబాబు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే కుప్పకూలి చనిపోయాడని, మృతుని భార్య మేకల అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నట్లు ఆయన తెలిపారు.



## ఆర్థిక సహాయం చేయడంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 8 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన వావిల్లా శారదా అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శారదా కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యదయ్య, పాలాది శివకృష్ణ,వెంకటయ్య, యదయ్య,మధుకాంత్,శ్రీశైలం, పరుష రాములు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఆవ గణేష్,హసన్,షఫీ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ మర్యాదపూర్వకంగా కలిసిన ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్

రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 08 : ఈరోజు బి ఎన్ రెడ్డి నగర్ డివి జన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రా మ్మోహన్ గౌరవ పురపాలక & ఐ టి శాఖా మం త్రి కల్వకుంట్ల తారక రామారావు ని ప్రగతి భవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా లక్ష్మి ప్రసన్న ఎల్ బి నగర్ నియోజ కవర్గంలోని పలు కాలనీలలో గత దశాబ్దకాలం పైగా పెండింగు లో ఉన్న రిజిస్ట్రేషన్ సమస్యను జి.ఓ 118 విడుదల చేసి పరిష్కరించినందుకు కె టి ఆర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.తదుపరి బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ల నిర్మాణం మరియు అసంపూర్తిగా ఉన్న త్రాగు నీటి పైప్ లైన్ల కొరకు, సామ నగర్ నుండి సచివాలయ నగర్ ఇండోర్ స్టేడియం వరకు భూగర్భ డ్రయినేజ్ ట్రంక్ లైన్ నిర్మాణంలో భాగంగా ఆంధ్రకేసరి నగర్ కాలని నుండి సచివాలయ నగర్ ఇండోర్ స్టేడియం వరకు అసంపూర్తిగా మిగిలిపోయిన భూగర్భ డ్రైనేజీ ట్రంక్ లైన్ ఏర్పాటుకు మరియు కప్పరాయ చెరువు సుందరీకరణకు అదే విధంగా సామ నగర్ నుండి సాహెబ్ నగర్ సబ్ స్టేషన్ వరకు సీసీ రోడ్డు నిర్మాణమునకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన కేటీఆర్అతి త్వరలో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. యువ నాయకులు రంజిత్ గౌడ్ గాయత్రి బ్యాంక్ కాలని అధ్యక్షురాలు సరస్వతి తదితరులు పాల్గొన్నారు




## గ్రహణ సమయంలో ఎలాంటి దుష్పరిణామాలు ఉండవు: పారా లీగల్ వాలంటీర్స్

భువనగిరి నవంబర్ 8 వార్త మిర్రర్ గ్రహణాలు ఏర్పడడం సహజ ప్రక్రియ అని, వాటిద్వారా ఎలాంటి చెడు ప్రభావాలు ఉండవని పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్ అన్నారు. మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రం లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద భువనగిరి మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు.అనంతరం ప్రజా సంఘాల నాయకులు, ప్రజలతో కలిసి , సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడిన సమయంలో సాయంత్రం 4 గంటల సమయంలో అరటి పండ్లు తిని ప్రజలను చైతన్య పరిచారు. సూర్య, చంద్ర గ్రహణాలు ఏర్పడిన సమయంలో ఎలాంటి ఆహార పదార్థాలు తినకూడదని, గడ్డి,గరక పోచలను నిత్యావసర వస్తువులపై వేయాలని, గర్భిణీ స్త్రీలు ఎలాంటి పానీయాలు, ఆహారం తీసుకోరాదని చెప్పడం లో ఎలాంటి శాస్త్రీయత లేదన్నారు. సూర్యునికి చంద్రునికి మద్య భూమి రావడంతో, భూమి నీడ చంద్రుని మీద పడి చంద్రుడు పాక్షికంగా కానీ, పూర్ణంగా కానీ కనిపించకపోవడంతో చంద్రగ్రహణం ఏర్పడుతుందని ఆయన అన్నారు. గ్రహణం పూర్తి అయిన తర్వాత స్నానం చేయాలని , ఇల్లు శుభ్రం చేసుకోవాలని చెప్పడం మూర?త్వం అని ఆయన అన్నారు. సైన్స్ ఎంతో అభివృద్ధి చెందినా ఇంకా కొంతమంది మూఢ నమ్మకాల బారిన పడి అభివృద్ధి కి ఆటంకం గా మారుతున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం, సామాజిక ఉద్యమ నాయకులు బట్టు రామచంద్రయ్య, షేక్ హమీద్ పాషా,ఎండీ ఇంతియాజ్, ఎం డి సలావుద్దీన్, షేక్ మీర, ఈర్లపల్లి వెంకటేష్, బానోతు భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నజీర్ ఆధ్వర్యంలో రేవంత్ జన్మదిన వేడుకలు

భువనగిరి నవంబర్ 8 వార్త మిర్రర్ : నజీర్ నివాసంలో జరిగిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ పార్టీ రథసారథి పీసీసీ అధ్యక్షులు మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను రేవంత్ అభిమాన సంఘం అధ్యక్షులు నజీర్ ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరి పట్టణంలోని ఆర్బినగర్ లోని నజీర్ నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల గొంతుకగా ప్రజా సమస్యలపై నిరంతరం ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజా నాయకుడిగా రాజకీయ జీవితం గడుపుతున్న ఎనుముల రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చకపోగా మిగులు బడ్జెట్ ఉన్న ఈ రాష్ట్రాన్ని అప్పులమయం చేసి రాష్ట్ర ప్రజలను కేసీఆర్ తాకట్టు పెడుతున్నాడని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చడానికి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి రేవంత్ వెంట తెలంగాణ ప్రజలందరూ నడవాలని కోరారు. ఏకకాలంలో మునుగోడు ఉప ఎన్నికలు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ చేపట్టిన భారత్ జోడోయాత్రను విజయవంతం చేయడంలో రేవంత్ రెడ్డి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఈ దేశానికి రాహుల్ నాయకత్వం ఎంత అవసరమో రాష్ట్రానికి రేవంత్ రెడ్డి నాయకత్వం కూడా అంతే అవసరమని ఆమె వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి సైనికుల వలే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పని చేయడమే రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయనకు మనం ఇచ్చే నిజమైన బహుమతి అని పేర్కొన్నారు. ఈ



సందర్భంగా సీతక్కకు నజీర్ పట్టు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచ కాల్చి సందడి చేశారు. కార్యకర్తలకు మిఠాయిలను పంపిణీ చేసి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ ఉద్దీన్ , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదాస్ గోవర్ధన్, మొహమ్మద్ వాజిద్, గుర్రం శీను, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి మహేందర్, యూత్ కాంగ్రెస్ నాయకుడు సిహెచ్ విశాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలిమినేటి కుమార్, మొహమ్మద్ చాంద్, మహమ్మద్ వసీం, మొహమ్మద్ సలీం, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## ముదిరాజ్ ల డిమాండ్స్

భువనగిరి నవంబర్ 8 వార్త మిర్రర్ : భువనగిరి స్థానిక రహదారి బంగ్లాలో జిల్లా ముదిరాజ్ సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన కార్యదర్శి శ్రీ సాధు విజయ్ కుమార్ గారు అధ్యక్షత వహించారు. ఇట్టి సమావేశంలో నవంబర్ 21న "తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవమును" ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. అలాగే ఉపాధికల్పనలో అన్యాయ నివారణ కోసం ముదిరాజులను బి.సి "డి" నుండి బి.సి "ఎ" గా మార్చాలని, ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు కొరకు 1000 కోట్ల రూపాయలు కేటాయించాలని, తెలంగాణ మత్స్యశాఖకు 3000 కోట్ల రూపాయలు కేటాయించి వివిధ పథకాల రూపంలో మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేసింది. ఇంకా అన్ని జిల్లాల్లో ఫిషరీస్ సొసైటీల ఎన్నికలు పూర్తి చేసి తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఎన్నికలు జరిపించాలి. మత్స్య సంపద, మేజర్ రిజర్వాయర్లలో భారీ ఎత్తున చేపల పెంపకాన్ని చేపట్టి తద్వారా వచ్చే



ఆదాయాన్ని మత్స్యకారులకు పంచాలనే డిమాండ్లు చేసింది. మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ పెంట నర్సింహ, తెలంగాణ బి.సి సంఘం రాష్ట్ర బాధ్యుడు మాటూరి అశోక్, మాజీ కౌన్సిలర్లు ఎనబోయిన జహంగీర్, కుక్కదువ్వు సోమయ్య, అంకర్ల సంజీవ, కూర శ్రీనివాస్, బోయిన బాలయ్య, మాటూరీ రాజు చింతల మచెందర్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# ఆర్టీసీ యూనియన్ల నేతలతో మంత్రి కేటీఆర్ భేటీ



హైదరాబాద్ : ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన అన్ని హామీలు గుర్తున్నాయని.. వాటిని త్వరలో నెరవేరుస్తామని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. ఆర్టీసీ యూనియన్లు వారి బాధ్యతను విజయవంతంగా నిర్వర్తించారని ఆయన ప్రశంసించారు. మంగళవారం బేగంపేటలోని మినిస్టర్ క్యాంప్ ఆఫీసులో మంత్రి కేటీఆర్‌-ను, కుందన్ బాగ్‌-లో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌-ను ఆర్టీసీ యూనియన్ నేతలు కలిశారు. మునుగోడు ఉపఎన్నికలో గెలిచినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్టీసీ కార్మికులకు 2017 పీఆర్సీ ఇవ్వాలని, యూనియన్లకు మళ్లీ అనుమతించాలని కోరారు.2013 పీఆర్సీ బకాయిలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇతర పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నేతలు మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తమని ఆర్టీసీ యూనియన్లకు మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. మంత్రి కేటీఆర్, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌-ను కలిసిన వారిలో ఆర్టీసీ టీఎంయూ జనరల్ సెక్రటరీ థామస్ రెడ్డి, ప్రెసిడెంట్ కమలాకర్ గౌడ్, అడ్వైజర్ యాదయ్య, మునుగోడు ఉద్యోగుల సమాఖ్య చైర్మన్ రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

### ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ ఇస్తం: బాజిరెడ్డి

ఆర్టీసీ కార్మికులకు త్వరలో పీఆర్సీ ఇస్తామని, సీఎం కేసీఆర్ ఈ విషయంపై ప్రకటన చేస్తారని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. మంగళవారం క్యాంప్ ఆఫీస్ లో మంత్రి కేటీఆర్ ను ఆయన కలిశారు. మునుగోడులో విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఆర్టీసీకి ఆర్థికంగా సహకరిస్తూ ప్రోత్సహిస్తున్న మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలే, మునుగోడు బైపోల్ లో టీఆర్ఎస్ ను గెలిపించాయన్నారు. ఇటీవల ఆర్టీసీకి రూ.100 కోట్లు సాంక్షన్ చేయడం, పెండింగ్ లో ఉన్న 3 డీఏలు, ఫెస్టివల్ అడ్వాన్స్ ఇవ్వడం సంతోషకరమన్నారు.

# 12న రామగుండానికి ప్రధాని



సీఐటీయూ కార్యదర్శి భూపాల్, ఏఐటీయూసీ అధ్యక్షుడు బాలరాజు, హెచ్ఎంఎస్ కార్యదర్శి రెబ్బ రామారావు, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు విజయ్‌భాస్కర్, టీఆర్ఎసకేవీ ప్రధాన కార్యదర్శి నారాయణ, సీఐటీయూ కార్యదర్శి జి.వెంకటేశ్ తదితరులు మాట్లాడారు. కేంద్రంలో మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. సింగరేణి, విద్యుత్, ఎన్‌టీపీసీ తదితర రంగాలను ప్రైవేటీకరించే చర్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### మోదీ టూర్‌కు కేసీఆర్ దూరం

ప్రధాని మోదీ రాష్ట్రంలో చేపట్టనున్న అధికారిక పర్యటనకు కూడా ముఖ్యమంత్రి దూరంగా ఉండనున్నారా!? ఈనెల 12న ప్రధాని వస్తున్నా రామగుండానికి సీఎం కేసీఆర్ వెళ్లడం లేదా!? ఈ ప్రశ్నలకు 'ఔను' అనే అంటున్నాయి టీఆర్ఎస్ వర్గాలు. నిజానికి, ఇది పూర్తిస్థాయిలో అధికారిక కార్యక్రమమే. ప్రధాన మంత్రి ఒక రాష్ట్రంలో పర్యటిస్తున్నప్పుడు పార్టీలకతీతంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరు కావడం ఆనవాయితీ. అయితే, గతంలో ప్రధాని చేపట్టిన మూడు పర్యటనలకు గైర్హాజరైనట్లుగానే... ఇప్పుడు కూడా వెళ్లడం లేదని టీఆర్ఎస్ వర్గాలు వివరిస్తున్నాయి. అయితే, ఆ మూడూ కూడా ప్రైవేటు కార్యక్రమాలు కావడం ఇక్కడ గమనార్హం. ముచ్చింతల్ సమతామూర్తి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రధాని మోదీ వచ్చారు. కానీ, స్వాగతం పలకడానికి కానీ కార్యక్రమానికి కానీ కేసీఆర్ హాజరు కాలేదు. నిజానికి, అప్పటి నుంచే మోదీ, కేసీఆర్ మధ్య వైరానికి బీజం పడిందనే వాదన ఉంది. రామానుజుల విగ్రహావిష్కరణ శిలాఫలకంపై సీఎం కేసీఆర్ పేరు పేర్కొనకపోవడంతో నొచ్చుకున్నారని, అందుకే వెళ్లలేదనే ప్రచారం జరిగింది. ఆ తర్వాత మే 26న ప్రధాని మోదీ ఐఎసబీ ద్వి దశాబ్ది ఉత్సవానికి హాజరయ్యారు. దానికి కూడా కేసీఆర్ హాజరు కాలేదు. అదే సమయంలో, బీజేపీయేతర పక్షాలను కూడగట్టడంలో భాగంగా సీఎం కేసీఆర్ అదే రోజు బెంగళూరుకు వెళ్లి, మాజీ ప్రధాని దేవెగౌడతో భేటీ అయ్యారు. ప్రధాని హైదరాబాద్‌కు వచ్చిన రోజే కేసీఆర్ బెంగళూరు టూర్ పెట్టుకోవడంపై అప్పట్లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. ఆ తర్వాత జూలై 2 నుంచి నగరంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలు జరిగాయి. అందులో భాగంగా జూలై 3న ప్రధాని నగరానికి వచ్చారు. అది పూర్తిగా పార్టీ కార్యక్రమం కావడంతో కేసీఆర్ పర్యటనకు దూరంగానే ఉన్నారు. ఇప్పుడు అధికారిక పర్యటనలో భాగంగా రామగుండం వస్తున్నా ఆ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరు కావడం లేదని టీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. నిజానికి, అధికారిక పర్యటనలో భాగంగా రాష్ట్ర రాజధానికి ప్రధాని వస్తే ప్రొటోకాల్‌లో భాగంగా ముఖ్యమంత్రి స్వాగతం పలకాల్సి ఉంటుంది. ఆ అధికారిక పర్యటన రాజధానికి బయట అయితే ప్రభుత్వం తరఫున ప్రతినిధిని పంపవచ్చు. ఇక, రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం కేంద్ర ప్రభుత్వ కార్యక్రమమని, దానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం ఉంటుందని, వెళ్లాలా, ప్రతినిధిని పంపాలా అనే అంశంపై ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవచ్చని అధికార వర్గాలు చెబుతున్నాయి.

### ప్రధాని సభకు 50 వేల మందిని తరలించాలని బీజేపీ నేతల నిర్ణయం

పెద్దపల్లి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా రామగుండంలో నిర్వహించే ప్రధాని మోదీ సభకు 50 వేల మందిని తరలించాలని బీజేపీ నేతలు నిర్ణయించారు. ఆర్ఎఫసీఎల్‌ను ఈనెల 12న ప్రధాని ప్రారంభించి జాతికి అంకితం చేసిన తర్వాత సభ నిర్వహించనున్నారు. ముందుగా ఈ సభకు లక్ష మందిని తరలించాలని భావించినప్పటికీ స్థలాభావం వల్ల కుదించారు. స్టేడియంలో కుర్చీలు వేసినా 25 నుంచి 30 వేల మందికి మించి పట్టరు. ఎన్టీపీసీ టౌన్‌షిపలోని మహాత్మాగాంధీ స్టేడియంలోనే సభను నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ప్రధాని పర్యటనకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. సభకు ఎక్కువగా రైతులను తరలించనున్నారు. పెద్దపల్లి జిల్లాతో పాటు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, మంచిర్యాల, కుమరంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల నుంచి తరలించేందుకు బీజేపీ నాయకులు సన్నద్ధం అవుతున్నారు. 74 అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాల్లోని ఫంక్షన్ హాళ్లలో బిగ్ స్క్రీన్లు పెట్టి రైతులు మోదీ పర్యటను ఆద్యంతం తిలకించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.



## ఆమనగల్లో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంగ్లీ రాములు

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 8 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో ఆమనగల్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంగ్లీ రాములు ఆధ్వర్యంలో .పి సి సి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పెద్ద ఎత్తున జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 8 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గ వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామ పంచాయతీలో తక్కెళ్ళపల్లి కాశయ్య మరణించడం జరిగింది విషయం కొప్పు శేఖర్ ద్వారా తెలుసుకున్న ఉప్పల చరిత్రబుల్ ట్రస్ట్ ఛైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి ఆత్మ శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించారు ఆలాగే దహన సంస్కారానికి తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3.000.రూపాయలు ఆర్థిక సాహయం చేశారు కార్యక్రమంలో కొప్పు శేఖర్ కొప్పు మల్లేష్ తక్కెళ్ళపల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు



## అన్ని దానముల కన్నా అన్నదానం గొప్పది

హుజూర్ నగర్ నవంబర్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి : గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం ,అన్నదాన కార్యక్రమము, మల్లెపల్లి కరుణాకర్ ధర్మపత్ని శైలజ దంపతులు ఎం. కె .ఆర్. బిన్ని మోడ్రన్ రైస్ మిల్, వారు 120 మంది అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసినారు ఈ సందర్భమున మల్లెపల్లి కరుణాకర్ ధర్మపత్ని శైలజ, విలేకర్ తో మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసే అవకాశం దొరకటం చాలా గొప్ప అదృష్టమనీ అన్ని దానముల కన్నా అన్నదానం మహా గొప్పదని ఆయన అన్నారు , 120 మంది అన్నదాన కార్యక్రమం జరిగినది, అన్నదాన కార్యక్రమం కంటే ముందు గా అయ్యప్ప స్వామి, దేవాలయంలో ప్రధాన అర్చకులు ఆమంచి ఉపేంద్ర శర్మ ప్రత్యేక పూజలు జరిపినారు, వారికి ,వారి ,కుటుంబ ,సభ్యులకు అన్నదాన ప్రభువైన ,అయ్యప్ప ఎల్లవేళలా చల్లగా చూడాలని ఆయుర్ –ఆరోగ్యం, ఐశ్వర్యం, వ్యవసాయం, వ్యాపారం , వారి రైస్ మిల్,అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, పిల్లలపై చదువులకు పై ఉద్యోగాలకి వెళ్లేటట్టుగా , ప్రత్యేక పూజలు చేసినారు మనసా ,వాచా ,కర్మణా, కోరుకుంటూ, అయ్యప్ప, కరుణ కటాక్షం కలగాలని అయ్యప్ప స్వాములు దీవించినారు ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ, అయ్యప్ప స్వాములు గురు స్వాములు పాల్గొన్నారు.



## తెలంగాణ ఫొటో & వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం మరియు ఫొటో టెక్ ఆధ్వర్యంలో

హుజూర్ నగర్ నవంబర్ 8 వార్తా మిర్రర్ ప్రతినిధి : ఈ నెల 18.19.20.లొ జరుగు రాష్ట్రం ఫొటోగ్రఫీ ఎగ్జిబిషన్ ఈఎక్స్ పి ఓ గోడ పత్రికను మంగళవారం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు క్షుకుట్ల లాలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చేపూరి లక్ష్మణ్గారు కుటుంబ భరోసా జిల్లా ఇన్చార్జ్ రవి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణా హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు జానీ పట్టణ ప్రధాన కార్యదర్శి రమేష్ పాల్గొని విజయవంతంగా ఆవిష్కరించటం జరిగినది ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ పట్టణ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు



## దుండిగల్ మున్సిపల్ పరిధిలోని 26 వ వార్డులో పర్యటించిన శంబీపూర్ కృష్ణ

దుండిగల్, వార్త మిర్రర్ నవంబర్ 08 : దుండిగల్ మున్సిపల్ పరిధిలోని 26వ వార్డు పరిధిలోని కేవీఆర్ వ్యాలీలో వివిధ అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలసి పర్యవేక్షించిన శంబీపూర్ కృష్ణ పనులల్లో నాన్యత్ర పాటించాలని కాంట్రాక్టరుకి సూచించడం జరిగింది, ఈ కారిక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఐఎఫ్టీయు హమాలీ సంఘం ఆధ్వర్యంలో కార్మిక నాయకుని కుటుంబానికి రూ.34 వేల ఆర్థిక సహాయం

హుజూర్ నగర్ నవంబర్ 8 వార్తా మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట పేట జిల్లా హుజూర్నగర్ పట్టణంలో ఇటీవల గుండె పోటుతో ఆకస్మికంగా మరణించిన సీనియర్ కార్మిక నాయకుడు పందిపోటు నాగేశ్వరరావు కుటుంబానికి ఐఎఫ్టీయు హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షులు మేకల నాగేశ్వరరావు, మలిదశ తెలంగాణ ఉద్యమ కారుడు యడ్ల విజయ్, హమాలీ సంఘం సీనియర్ నాయకులు మన్నెం పెద నాగేశ్వరరావులు బాధిత కుటుంబ సభ్యులకు రూ. 34 వేలు సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పందిపోటు నాగేశ్వ రరావు కార్మిక సంఘ నాయకునిగా అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. కార్మిక కుటు ంబాలకు ఐఎఫ్టీయు ప్రతి కష్టంలోను అండగా నిలుస్తుందన్నారు. హమాలీ సంఘం టౌన్ అధ్యక్షులు పార్దబోయిన గురవయ్య,నాయకులు ఓర్సు వెంకటేశ్వర్లు, పార్దబో యిన వీరయ్య,వట్టికూటి శ్రీనివాస్ గౌడ్,సత్యం,పందిపోటు రాములు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధితో.. అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : టీబీ వ్యాధి ఒకవైపు..అప్పుల బాధ మరోవైపు ఆత్మహత్య చేసుకునేలా ఆ వ్యక్తిని కృంగదీసిన సంఘటన మండలంలోని బంగ్లాపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై జాఢీ శ్రీధర్ కథనం ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని బంగ్లాపల్లి గ్రామానికి చెందిన తవిటి రాజేష్ 32 గత 5 సంవత్సరముల నుండి ఒకవైపు టీబీ వ్యాధితో బాధపడుతూ.. మరోవైపు బంగ్లాపల్లి గ్రామంలో చేపల చెరువును లీజుకు తీసుకు నేందుకు పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో మనస్థాపం చెంది.. మనో వేదనకు గురై..గత నెల 31న ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమ యంలో పురుగుల మందు తాగగా గమనించిన చుట్టుపక్కల వారు కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో చికిత్స నిమిత్తం చిట్యాల లోని ఆసుపత్రికి తరలించగా.. మెరుగైన వైద్యం కోసం డాక్టర్ల సూచనల మేరకు వరంగల్ లోని ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ ఈనెల 7న రాత్రి 7:40 గంటలకు చనిపోగా మృతుని భార్య తవిటి రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.



**భువనగిరి నవంబర్ 8 వార్త మిర్రర్ : కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈరోజు చంద్రగ్రహణం సందర్భంగా రోకలి నిలబెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో సరోజ రమాదేవి గాయత్రి తదితరులు పాల్గొన్నారు**



### ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ విజేత వెంకటేశ్వరరావు మాస్టర్ నరేష్లను

## సన్మానించిన దొడ్ల రామకృష్ణ గౌడ్

ఎల్లమ్మబండ, వార్త మిర్రర్ నవంబర్ 08 : 124 డివిజన్ ఎల్లమ్మబండలో నివసించే వెంకటేశ్వరరావు ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ లో రెండోవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించిన సందర్భంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ మరియు డివిజన్ గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి కలిసి ఛాంపియన్ షిప్ సాధించిన వెంకటేశ్వరరావు మరియు మాస్టర్ నరేష్ లను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం దొడ్ల రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఇట్లాంటి విజయాలు మరెన్నో సాధించాలని మన ఎల్లమ్మబండకు మంచి పేరు తేవాలని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్య వైద్యం ఉపాధి వీటి మార్గంలో నడుస్తున్న ఐక్యత ఫౌండేషన్


### కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల కన్నీళ్లు తుడవడానికి కంకణం కట్టుకున్న ఐక్యత ఫౌండేషన్.. ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 8 : 2013లో ఐక్యత ఫౌండేషన్ స్థాపించి వాళ్ళ తాత సుంకిరెడ్డి పేరు స్థిర స్థాయిలో నిలిచిపోయేలా సేవలు చేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విద్య వైద్యం ఉపాధి అంటూ సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో మంచి స్థానాన్ని నిలబెట్టుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి వారు చేసే సేవా కార్యక్రమాలు సిసి రోడ్లు వేయించడం దేవాలయాలకు విరాళాలు లక్షల కొద్దిగా ఇవ్వడం వాటర్ ప్లాంట్స్ పెట్టించడం స్కూల్స్ బెంచీలు ఫ్యాన్స్ క్రీడా సామాగ్రి విద్యార్థులకు చదువుకోవడానికి కావలసిన మెటీరియల్స్ మరియు వాళ్ళ ఫీజులు అనారోగ్యంతో ఉన్నవారికి ఆర్థిక సహాయలు కాలు లేని వారికి ప్లాస్టిక్ లెగ్స్ పేద విద్యార్థుల చదువుకోసం 10.000 ల నుంచి 50.000 వరకు ఆర్థిక సాయం చేయడం వృతంతులకు కుట్టు మిషన్లు ఇవ్వడం ఎవరు లేని వారికి కిరాణా షాప్ పెట్టించడం హాస్పిటల్లో ఎమర్జెన్సీ కోసం తక్షణ ఆర్థిక సాయం 5000.ల నుంచి 1.00.000.రూపాయల వరకు ఆర్థిక సాయం చేయడం ఉద్యోగ శిక్షణ కోసం స్పోర్ట్స్ సంబంధించిన షూస్ క్రీడా డ్రస్సులు మెటీరియల్స్ అందించడం ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయేలా గుర్తిండి పోయేలా సంస్థను నడుపుతున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 2013 నుంచి సుంకిరెడ్డి చారిటబుల్ ట్రస్టు స్వచ్ఛంద సంస్థలో స్టార్ట్ అయిన ఈ రోజు వరకు ప్రజలందరిని ఐకతగా మార్చడం జరిగింది రాష్ట్రంలో ఎవ్వరు సహాయం అడిగిన ఏ మారుమూల గ్రామంలో అయినా ఏ ప్రాంతంలో అయినా బడుగు బలహీన వర్గాలు అయిన సహాయం అడిగితే తన ట్రస్టు ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఆదుకోవడం జరుగుతుంది అని కొని ఆడారు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఇలా చూసుకుంటూ పోతే 2013 నుంచి నేటి వరకు దాదాపు 10 కోట్ల వరకు సేవ చేయడానికి ఖర్చు పెట్టారని చెప్పవచ్చు ఈరోజు ఏ రాష్ట్రంలోని ఏ ప్రాంతానికి వెళ్లిన ఈ గ్రామానికి వెళ్లిన ఏ మండలానికి వెళ్లిన ఏ నియోజకవర్గానికి వెళ్లిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహాయం పొందిన వారే ఉంటారని చెప్పవచ్చు ఇలా సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్న నేను ఏ జన్మలో చేసుకునాన్నో నాకు ఈ పుణ్యం దక్కడానికి ప్రజలకు ఇంకా సేవ చేస్తానే ఉంటా ఈ కట్ట కాలే వరకు ప్రజల కోసమే వాళ్ళ కష్ట సుఖాలను తెలుసుకొని వాళ్లకు తోడుగా నీడగా ఉంటానని వాళ్ల కన్నీళ్లు తుడవడానికి ముందుంటా నా ఐక్యత ఫౌండేషన్ ఎల్లవేళలా ప్రజలకు తోడుగా నీడగా ఉంటుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చెప్పడం జరిగింది

## అసుపల్లీగూడ చేర్లగూడ గ్రామాలలో 275 లక్షల అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన

### జెడ్ పి చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి





రంగారెడ్డి జిల్లా, వార్త మిర్రర్ : చేవెళ్ల నియోజకవర్గంలోని షాబాద్ మండలంలోని అసు పల్లీ గూడ, చేర్లగూడ గ్రామాలలో 275 లక్షల అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఛైర్పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, రంగా రెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్ సి పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్ ఏల్ ఏ కాలె యాదయ్య, కొడంగల్ ఎమ్ ఏల్ ఏ పట్నం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. దివంగత నేత పట్నం రాజేందర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ నిధులనుండి షాబాద్ మండలమునకు జిల్లా పరిషత్ నుండి అన్ని సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు కెసిఆర్ చెప్పట్టిన అభివృద్ధి పథకాలే మునుగోడు ఉప ఎన్నికలలో టీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిపి కోట్ల ప్రశాంతి మహేందర్ రెడ్డి, మండల ఎంపీటీసీలు సర్పంచ్ లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం స్థానిక జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.



## అంత్యక్రియలకు అభిమన్యురెడ్డి ఆర్థిక సహాయం

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండలంలోని నందిగామ గ్రామనికి చెందిన కాకి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా TRS పార్టీ నాయకులు చించోడ్ అభిమన్యు రెడ్డి యువసేన సభ్యుల ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంటయ్య, ఎంపీటీసీ శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, AMC డైరెక్టర్ శ్రీనివాసులు, వార్డ్ మెంబర్ జంగమ్మ, రాఘవేంద్ర, జీవన్, వెంకటేష్, శేఖర్ గ్రామస్తులు మరియు TRS నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంబీబీఎస్ విద్యార్థిని చేయూతనిచ్చిన యువ నాయకుడు చించోడ్ అభిమన్యు రెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండలంలోని సింగమ్మగూడ తండా గ్రామ పంచాయితీ లో హెంళ్ల నాయక్ తండా కు చెందిన సభవట్. మహేశ్వరి MBBS ఎంబీబీఎస్లో సీటు సాధించి ట్యూషన్, హాస్టల్ ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విద్యార్థిని మహేశ్వరి చదువుకోవడనికి ఆర్థిక స్థోమత లేకపోడంతో TRS పార్టీ నాయకులు అభిమన్యు రెడ్డి ని కోరగా ఆయన వెంటనే స్పందించి ఆర్థిక సాయాన్ని అందించడం జరిగింది. చదువుకోవడనికి ఆర్థిక సహాయాన్ని అందించి విద్యను ప్రోత్సహిస్తున్న అభిమన్యు రెడ్డి ని విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేసారు. స్థానిక గ్రామ సర్పంచ్ చాందినర్సింహా నాయక్ తెరాస వాల్య నాయక్, నరేష్ గ్రామ తెరాస ఉప అధ్యక్షులు రూప్ సింగ్, సర్పంచ్ తనయుడు శ్రీనివాస్, బల్కోటి మరియు విద్యార్థి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ అనుమతులు లేకుండా మైనింగ్ దందా..!

**ఇష్టారాజ్యాంగ సున్నపురాయి తవ్వకాలు.. ఉత్తుత్తి ఆన్ లైన్ మోనిటరింగ్.**

**పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా మైహోం సిమెంట్స్ చౌటపల్లి,వేపలమాదారం మైన్స్.**

**మైహోమ్ సంస్థపై పర్యావరణ శాఖ కేసు నమోదు.. భారీగా అక్రమ మైనింగ్ గుర్తింపు.**

**చౌటపల్లి,వేపల మాధారం మైన్స్, యూనిట్-3 సిమెంట్ ఉత్పత్తి నిలిపివేత.**

**ఈసీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న యూనిట్-4 నిర్మాణ పనులు కూడా నిలిపివేత.**

**రూ.కోట్లల్లో జరిమాన విధించే అవకాశం?.. జరిమానా ద్వారా సమకూరే రుసుమును స్థానిక గ్రామాల్లో ఖర్చు చేయ్యాలని డిమాండ్**





సూర్యాపేట జిల్లా వార్త మిర్రర్ జిల్లా ప్రతినిధి : మొన్న డెక్కన్ సిమెంట్స్... నిన్న ఎన్సీఎల్ సిమెంట్స్.. నేడు మై హెూం సిమెంట్స్ వంతు.సున్నపురాయి మైనింగ్ పై పెద్ద ఎత్తున అక్రమాలు బయటపడుతున్నాయి. గతేడాది ఫారెస్ట్ భూముల్లో అక్రమ మైనింగ్ పాల్పడ్డందుకు పాలకీడు మండలంలోని డెక్కన్ సిమెంట్ సంస్థకు రూ.25 కోట్ల వరకు మైనింగ్ శాఖ జరిమానా విధించింది. ఇటీవల మఠంపల్లి మండలంలోని ఎన్సిఎల్ సంస్థకు మైనింగ్ నిబంధనలు ఉల్లంఘించి నందుకు గాను రూ.90 కోట్ల వరకు జరిమానా పడింది.ఇప్పుడు మేళ్లచెరువు పరిధిలోని మైహెూం సిమెంట్స్ అక్రమ సున్నపురాయి మైనింగ్ కార్యకలాపాలు బట్టబయలైతున్నాయి.చౌటపల్లి, వేపలమాదారం గనిలో పర్యావరణ అనుమతులు ఉల్లంఘించి,పెద్ద ఎత్తున అక్రమ మైనింగ్ కార్యకలాపాలు జరిగినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. పర్యావరణ అనుమతుల నిబంధనలను ఉల్లంఘించి, అక్రమ మైనింగ్ చేసినందుకు మైహెూం సంస్థకు పెద్ద ఎత్తున రూ.వందల కోట్లల్లో జరిమాన పడే అవకాశం ఉన్నట్లు నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు ఇప్పటికే విచారణ పూర్తి చేసినట్లు సమాచారం.మైనింగ్ సంస్థలే కాకుండా పర్యావరణ నష్టానికి పాల్పడ్డట్టు ఇప్పటికే గుర్తించిన కాలుష్య నియంత్రణ మండలి మైహెూం సంస్థపై కోర్టులో కేసులు దాఖలు చేశాయి.పర్యావరణ అనుమతుల ఉల్లంఘన కేసులో జరిమానాతో పాటు, శిక్ష తప్పదని తెలుస్తుంది అదేవిధంగా అక్రమ మైనింగ్ పై రూ.కోట్లల్లో అపరాధ రుసుము చెల్లించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. మైనింగ్ కార్యకలాపాల వల్ల ప్రభుత్వానికి వచ్చే రాయల్టీతో స్థానిక గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు, చేపడుతున్నామని సిమెంట్ కంపెనీలు, ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటున్నాయి.అయితే అదే సిమెంట్ సంస్థలు అక్రమ మైనింగ్ కు పాల్పడితే చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయి.మైనింగ్ రాయాల్టీ ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సమకూరే నిధులను స్థానిక గ్రామపంచాయతీలల్లో నిబంధనల ప్రకారం ఖర్చు చేయడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్రమ మైనింగ్, పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించి పర్యావరణానికి నష్టం కలిగిస్తున్న సంస్థలపై ఎటువంటి చర్యలు తీసుకుంటారా అని ప్రభావిత గ్రామపంచాయతీల ప్రజలు వేచి చూస్తున్నారు. అక్రమ మైనింగ్, పర్యావరణ నష్టంపై అపరాధ రుసుము ద్వారా వచ్చే డబ్బును స్థానిక గ్రామపంచాయతిల అభివృద్ధికి ఖర్చు చేయాలని ఆయా పర్యావరణ ప్రభావిత గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**ఈసీ ఉల్లంఘించి సున్నపురాయి తవ్వకాలు...**

సున్నపురాయి మైనింగ్, సిమెంట్ ఉత్పత్తి కార్యకలాపాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్, ఫారెస్ట్ క్లియరెన్స్, సిఎఫ్ఈ, సిఎఫ్ఓ, మైనింగ్ ప్లాన్ నిబంధనల మేరకు నిర్వహించాల్సి ఉంటుంది. ఏ ఒక్క నిబంధనలను ఉల్లంఘించినా పర్యావరణ నష్టం వాటిల్లుతుంది. ఈసీ ఉల్లంఘన, పర్యావరణ నష్టం పై పెద్ద ఎత్తున జరిమానా విధించే అధికారం ఇటు పర్యావరణ శాఖకు, మైనింగ్ శాఖకు ఉంటుంది. అయితే మైహెూమ్ సిమెంట్ పరిశ్రమ సంబంధించిన చౌటపల్లి మైన్స్ ద్వారా 262 హెక్టార్లో సున్నపురాయి తవ్వకాలు జరుపుతున్నారు.2005 నుండి చౌటపల్లి మైన్స్ వాడుకలో ఉంది.2007వరకు 46హెక్టార్లలో సున్నపురాయి తవ్వకానికి మైనింగ్ అనుమతులు ఉండగా 2008 నుండి మరో 216హెక్టార్లకు ఈసి పొంది పూర్తి 262 హెక్టార్లలో చౌటపల్లి మైన్స్- %×% విస్తరించి ఉంది. ఈ మైన్స్ నుండి ఏడాదికి 10 లక్షల టన్నుల సున్నపురాయి తవ్వకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు పర్యావరణ అనుమతులు జారీ చేశారు. అయితే 2007-08 సంవత్సరం గాను 10 లక్షల టన్నులు మైనింగ్ కు ఈసీ అనుమతులు ఉండగా, ఈసీ అనుమతిని ఉల్లంఘించి 12,83,500టన్నుల అధిక సున్నపురాయి తవ్వకాలు అక్రమంగా జరిపారు. ఇటీవల అక్రమ మైనింగ్ పై విచారణ చేపట్టిన దర్యాప్తు సంస్థలు ఈసి ఉల్లంఘించి సుమారు 3 లక్షల టన్నుల వరకు అదనంగా అక్రమ మైనింగ్ జరుగుతున్నట్లు గుర్తించారు.ఈసి ఉల్లంఘించి, అక్రమంగా జరిపిన మైనింగ్ పై చర్యలు తీసుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి. వేపలమాదారం సున్నపురాయి గనిని మైహెూం సంస్థ 2002 నుండి నిర్వహిస్తుంది. వేపల మాదారం గని విస్తీర్ణం 121 హెక్టార్లకు కేంద్ర ప్రభుత్వ సంస్థల నుండి పర్యావరణాన్ని అనుమతులు ఆ సంస్థ పొందింది. ఈ గనిలో 30 హెక్టార్ల అటవీ భూమి ఉంది. ఎటువంటి ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకోకుండా మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఫారెస్ట్ భూమి ఉన్నట్లు నిర్ధారించుకున్న మైహెూమ్ సంస్థ 2014లో 30హెక్టార్ల ఫారెస్ట్ భూమి తన మైనింగ్ లీజు నుండి ఉపసంహరించుకొని రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించింది. అయితే 2002 నుండి 2014 వరకు ఎటువంటి ఫారెస్ట్ క్లియరెన్స్ లేకుండా రిజర్వ్ ఫారెస్ట్ భూమిలో మైహెూం సంస్థ మైనింగ్ నిర్వహించింది.ఎటువంటి ఫారెస్ట్ క్లియరెన్స్ లేకుండా 12 సంవత్సరాలు రిజర్వ్ ఫారెస్ట్ భూమిలో మైనింగ్ నిర్వహించినందుకు గాను పూర్తి వేపలమాదారం మైన్స్ చట్టవిరుద్ధమని కామన్ కాజ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు లో 02-08-2017సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మైహెూం సంస్థ పై చర్యలు తీసుకోవాలని స్థానిక న్యాయవాది కమతం నాగార్జున, భాజపా ఎంపీ ధర్మపురి అరవింద్ కేంద్రప్రభుత్వ దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేశారు. రిజర్వ్ ఫారెస్ట్ భూమిలో అక్రమ మైనింగ్ నేరనిరూపణ అయితే రూ.వందల కోట్ల జరిమాన మైహెూం సంస్థకు విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

**మైహెూం మైనింగ్ నిలిపివేత**

పర్యావరణ అనుమతుల నిబంధనలను ఉల్లంఘించిన మైహెూం సిమెంట్స్ పరిశ్రమకు సంబంధించిన చౌటపల్లి మైన్స్ పై ఇప్పటికే కాలుష్య నియంత్రణ మండలి-ప్రభుత్వం తరఫున కేసు నమోదు చేశాయి.చౌటపల్లి మైన్స్ నుండి సున్నపురాయి తవ్వకాన్ని నిలిపివేశారు. తదానానుగుణంగా మైన్స్ పై ఆధారపడి నడుస్తున్న మైహెూం సిమెంట్స్ యూనిట్-3 సిమెంట్ ఉత్పత్తి నిలిచిపోయింది. వేపలమాదారం మైన్స్ ఫారెస్ట్ క్లియరెన్స్ లేకుండా పెద్ద ఎత్తున మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించారు. పర్యావరణ అనుమతుల ఉల్లంఘనపై విచారణ నేపథ్యంలో మైన్స్ పర్యావరణ అనుమతులు రెన్యువల్ కాలేదు. 22-02-2022 తేదీ నుండి పర్యావరణ క్లియరెన్స్ లేక మైన్స్ నుండి సున్నపురాయి తవ్వకం పూర్తిగా నిలిచిపోయింది. నూతనంగా చేపట్టిన మైహెూమ్ సిమెంట్ యూనిట్-4 పర్యావరణ అనుమతుల ఉల్లంఘన, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు నుండి అనుమతి లేకుండా చేపడుతున్న నిర్మాణాలను ప్రభుత్వ యంత్రాగాం నిలిపివేసింది. అధికారికంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు మైహెూమ్ సిమెంట్స్ కార్యకలాపాలను నిలిపివేసినప్పటికీ.. అనధికారికంగా దొడ్డిదారిన మైనింగ్,ఇతర నిర్మాణ పనులు జరుగుతున్నట్లు తెలుస్తుంది.ఈసీ ఉల్లంఘనలపై ఇప్పటికే విచారణ పూర్తి చేసిన దర్యాప్తు సంస్థలు చర్యలకు సిద్ధమవుతున్నారు.అక్రమ మైనింగ్ పై రూ.వందల కోట్ల జరిమానా విధించే అవకాశం ఉంది. దొడ్డి దారిన మైనింగ్, ఇతర పనులు చేపట్టినా సదరు సంస్థలు వాటికి లెక్కలు చూపించాల్సి ఉంటుంది.ఈ నేపథ్యంలో దొడ్డిదారిన నిర్వహించే పనులకు సైతం పెద్ద ఎత్తున జరిమానా విధించే అవకాశం లేకపోలేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పర్యావరణ నష్టం, అక్రమమైనింగ్ పై జరిమానాల ద్వారా వచ్చే రూ.కోట్ల రూపాయల రుసుమును స్థానిక గ్రామపంచాయతీల అభివృద్ధి ఖర్చు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### ఈసీ నిబంధనల మేరకు నిధులు ఖర్చుచేయ్యాలి

పర్యావరణ అనుమతుల్లో పేర్కొన్న నిబంధన మేరకు ప్రాజెక్టు పూర్తి వ్యయంలో 5% నిధులను స్థానిక గ్రామ పంచాయతీల అభివృద్ధి ఖర్చు చేయాలి.2%సిఎస్ఆర్ నిధులను ఖర్చుచేయ్యాలి. పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ హామీల్లో పేర్కొన్న విధంగా స్థానిక యువతకు ఉద్యోగాలు, విద్య, వైద్యం అత్యవసర సేవలకు నిధులు కేటాయించాలి.ఈసి నిబంధనలను పరిశ్రమలు ఉల్లంఘిస్తున్నాయి. **- శంకర్ రెడ్డి సర్పంచ్ మేళ్లచెరువు**

### ఈసీ ఉల్లంఘణపై కోర్టులో కేసు దాఖలు చేసాం

మైహెూమ్ సిమెంట్స్ ఈసీ ఉల్లంఘించినట్లు మాదృష్టికి వచ్చింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పర్యావరణ సంస్థలు ఆదేశాల మేరకు స్థానిక కోర్టులో కేసు దాఖలు చేయడం జరిగింది.కోర్టు ఉత్తర్వులు మేరకు జరిమానా విధించడం జరుగుతుంది.అక్రమ మైనింగ్ పై మైనింగ్ సంస్థలు జరిమానా విధిస్తారు. **-సురేష్ బాబు పర్యావరణ ఇంజనీర్ (ఈఈ) నల్గొండ**



## తలకొండపల్లిలో ఘనంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బర్తే సెలబ్రేషన్స్

వార్త మిర్రర్ నవంబర్ 8 : తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు, తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జుల మహేష్,మరియు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి,గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలతో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు

### ఆరో వార్డు అధ్యక్షుడు రావుల ముత్యాలు



చౌటుప్పల్, వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికలు టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపొందినందుకు చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో తంగడపల్లి ఆరో వార్డు అధ్యక్షులు రావుల ముత్యాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. ఈ గెలుపుకు సహకరించిన కుత్బాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో దయాకర చారి, రావుల అంజయ్య, కేతరాజు బాలకృష్ణ, రావుల లింగస్వామి, బొంగు మధు, ఫకీర్, శ్రీపతి రమేష్, సాయల్, రావుల నాగరాజు, కేతరాజు మురళి, అంజయ్య, హరీష్, గణేష్,మంగేష్,నరసింహ, బొంగు మనోజ్, కుత్బుల్లాపూర్ ఇంచార్జు భాస్కర్,అశోక్, మారయ్య తదితరులు పాల్గొన్నారు



## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : జడ్చర్ల మున్సిపాల్ పరిధి 22 వ వార్డులో కాటేపాక శేఖర్ అనే వ్యక్తి అనారోగ్యం తో మరణించడం జరిగింది ఇ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దొరేపల్లి రవీందర్ మరణించిన వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారం తో వారి అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం 5.000 రూపాయలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కావలి నరసింహ, బూరెడ్డి పల్లి మాజీ సర్పంచ్ గుండు వెంకటేష్ ,కౌన్సిలర్ సుంకసారి రమేష్, నరేష్,శివప్రసాద్,శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు



## ఎంబీబీఎస్ విద్యార్థిని చేయూతనిచ్చిన యువ నాయకుడు చించోడ్ అభిమన్యు రెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండలంలోని సింగమ్మగూడ తండా గ్రామ పంచాయితీ లో హెంల్ల నాయక్ తండా కు చెందిన సభవట్. మహేశ్వరి MBBS ఎంబీబీఎస్లో సీటు సాధించి ట్యూషన్, హాస్టల్ ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విద్యార్థిని మహేశ్వరి చదువుకోవడనికి ఆర్థిక స్థోమత లేకపోడంతో TRS పార్టీ నాయకులు అభిమన్యు రెడ్డి ని కోరగా ఆయన వెంటనే స్పందించి ఆర్థిక సాయాన్ని అందించడం జరిగింది. చదువుకోవడనికి ఆర్థిక సహాయాన్ని అందించి విద్యను ప్రోత్సహిస్తున్న అభిమన్యు రెడ్డి ని విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ చాందినర్సింహా నాయక్ తెరాస వాల్య నాయక్, నరేష్ గ్రామ తెరాస ఉప అధ్యక్షులు రూప్ సింగ్, సర్పంచ్ తనయుడు శ్రీనివాస్, బల్కోటి మరియు విద్యార్థి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థికసహాయం

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండలంలోని నందిగామ గ్రామనికి చెందిన కాకి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా TRS పార్టీ నాయకులు చించోడ్ అభిమన్యు రెడ్డి యువసేన సభ్యుల ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పెంటయ్య, ఎంపీటీసీ శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, AMC డైరెక్టర్ శ్రీనివాసులు, వార్డ్ మెంబర్ జంగమ్మ, రాఘవేంద్ర, జీవన్, వెంకటేష్, శేఖర్ గ్రామస్తులు మరియు TRS నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అపన్నా హస్తం కోసం ఎదురుచూపు



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 08 : కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన వెలిచాల జమున గత మూడు నెలల క్రితం డెలివరీ అయి బాబుకు జన్మను ఇవ్వడం జరిగింది. గతంలో ఆరు సంవత్సరాల కూతురు కూడా ఉంది. భర్త ఉపాధి కోల్పోయి గల్ఫ్ నుండి తిరిగి రావడం జరిగింది. అదే సమయంలో ఈ కుటుంబాన్ని విధి వెక్కిరించినట్లు తల్లి జమునకు డెలివరీ అయిన అనంతరం గుండెలో రక్తం గడ్డలు కట్టడంతో ప్రాణాపాయ స్థితిలో జగిత్యాల ప్రభుత్వ హాస్పిటల్ నుండి హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకువెళ్లగా రోజుకు 80 వేల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని చెప్పగా ఆర్థిక స్తోమత లేక తల్లి జమున బిడ్డల కోసం తల్లడిల్లుతూ బతకాలనే ఆశతో ప్రస్తుతం హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. ఒకవైపు తల్లిపాలకు దూరమైన మూడు నెలల పసిగుడ్డు.తల్లి ఎప్పుడు తిరిగి వస్తుందా అని ఎదురుచూస్తున్న 6సంవత్సరాల ఆడకూతురు. తల్లి ఆరోగ్య పరిస్థితి రోజురోజుకు క్షీణించడం మరోవైపు. ఉందామంటే ఇల్లుకూడా సరిగాలేని ఇ బీద పరిస్థితులు. చిన్న తనం లోనే తల్లిని కోల్పోయిన జామున ఇప్పుడు తన పిల్లలకు ఏ గతి పడుతుందో అనే ఆవేదనతో. గుండెలో పెరుగుతున్న భారం వల్ల తల్లి కూతుర్ల బాధ చుట్టూ అందరి మనస్సును కలచివేస్తుంది. మెరుగైన వైద్యం కోసం దాతలు పెద్ద మనసు చేసుకొని మీకు తోచిన సహాయం అందించి ఇద్దరు పసిపిల్లలు ఉన్న తల్లిని ఆదుకుంటారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం భర్త:దేవేందర్ సెల్ No :9908024369. చెల్లె యమునా బ్యాంకు అకౌంట్. తెలంగాణ గ్రామీణ బ్యాంకు A/c No:79055911253. ఫోన్ పే నెంబర్ :8897556849.



## వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను ప్రారంభం

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 08 : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి ఏకీన్ పూర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకిన్ పూర్.మరియు అల్లమయ్యా గుట్ట వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను శాసన సభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. ఆదేశాల మేరకు జడ్పిటిసి దారిశెట్టి లావణ్య రాజేష్. ఎంపీపీతోట నారాయణ.మున్సిపల్ ఛైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్.మున్సిపల్ వైస్ ఛైర్మన్ గడ్డమీది పవన్.ఏఎంసి మాజీ వైస్ ఛైర్మన్ కాశిరెడ్డి మోహన్ రెడ్డి.జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చీటి వెంకట్రావు.వాయిస్ ఎంపీపీ చీటి స్వరూప. సంఘ అధ్యక్షులు సింగిరెడ్డి నర్సారెడ్డి. లు ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు చేపూరి జీవన్ రెడ్డి.మండల వ్యవసాయ అధికారిణి.నాగమణి.వ్యవసాయ విస్తరణ అధికారి నరేష్. సివిల్ సప్లయి అధికారి శ్రీ శ్రీనివాస్ యాదవ్. కార్యవర్గ సభ్యులు.మ్యాదరి రాజం, పుటుకపు నర్సారెడ్డి, వరికంటి సాగర్,ఎర్ర భాగ్య మరియు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు పేర్ల సత్యం .బద్దీ సుజాత మురలిగారు .రైతు లు.సంఘ సిబ్బంది పాల్గొన్నారు..




## తెలంగాణ రాష్ట్రంలో బిల్లింగ్ వర్కర్స్ రాష్ట్ర మూడో మహాసభకు

హుజూర్ నగర్ నవంబర్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ మండలంలో నుండి 50 మంది మహబూబాబాద్ లో జరిగే బిల్లింగ్ వర్కర్స్ రాష్ట్ర మూడో మహాసభకు జెండా ఊపి ప్రారంభోత్సవం చేసిన సిఐటియు జిల్లా నాయకులు శ్రీ లం శ్రీను బిల్లింగ్ కార్మికుల జిల్లా కార్యదర్శి సోమయ్య గౌడు బిల్లింగ్ వర్కర్స్ పట్టణ అధ్యక్షుడు వెంకన్న జిల్లా కమిటీ సభ్యులు బాలాజీ సైదా రాములు వెంకన్న సైదులు తదితరులు పాల్గొన్నారు



## మంత్రి కేటీఆర్‌ని కలిసిన దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ నవంబర్ 08 వార్త మిర్రర్: మునుగోడు ఉప ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కేటీఆర్ ని నల్గొండ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు.మంత్రి కేటీఆర్ కి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రీ శ్రీ శ్రీ త్రిలింగేశ్వర స్వామి అభిషేకము రుద్రాభిషేకములు జరుపుటకు ఘనంగా ఏర్పాటు

### తాజ్పూర్ సర్పంచ్ బొమ్మరపు సురేష్

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ త్రిలింగేశ్వర స్వామి దేవాలయంలో జరుగు అభిషేకము రుద్రాభిషేకము పలు పూజా కార్యక్రమాలు జరుగును . ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి వనిత దంపతులు వచ్చేస్తున్నారు ఆలయంలో జరుగు పలు కార్యక్రమాలను. ర్యాకల శ్రీనివాస్ తాజ్పూర్ ఉపసర్పంచ్ సంతోష ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాప్రతినిధులు భక్తులు తాజ్పూర్ గ్రామ ప్రజలు భక్తజనం పాల్గొంటారు



## భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా కరెంటోత్ శంకర్ నాయక్ ఎన్నిక

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్: భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గా కరంటోత్ శంకర్ నాయక్ ఎన్నిక. ఈఎన్నిక నియామక పత్రని గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు భూక్య నరేష్ నాయక్ చేతుల మీదుగా గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి కి అందజేశారు. ఈ ఎన్నికకు సహకరించిన యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ కి,గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ కి,జిల్లా ప్రదాన కార్యదర్శి మళోత్ రమేష్ నాయక్ కి, బీజేపీ సూర్యాపేట జిల్లా నాయకులు రమావత్ మంగ్తనాయక్కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ సాయి కుమార్, మండల గిరిజన మోర్చా అధ్యక్షుడు కోర్ర శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు పై ట్రాఫిక్ పోలీస్ లేరనుకుంటే...పొరపాటే!

సరూర్ నగర్, వార్త మిర్రర్ నవంబర్,08 : ఎల్బీనగర్ సర్కిల్ చుట్టూరా ప్రాంతాలలో ట్రాఫిక్ పోలీస్ లేరనుకుంటే... పొరపాటేనని ట్రాఫిక్ ఏసిపి అంజయ్య అన్నారు. రహదారులపై వాహనదారులు చేసే ప్రతి పనిని సీసీ కెమెరాలు ద్వారా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఓ ఫిర్యాదు మేరకు సీసీ కెమెరాలతో గమనించిన ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీసులు నేడు నిబంధనలను ఉల్లంఘించి రోడ్డు, ఫుట్ పాత్ ఆక్రమణలకు పాల్పడిన వారి పై నేడు చలానాలు విధించారు. వాహనదారులు... తస్మాత్ జాగ్రత్త!

# రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేతావత్ భిల్యా నాయక్

### రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్ని పండుగలాగా జరిపిన కాంగ్రెస్ శ్రేణులు



దేవరకొండ నవంబర్ 08 వార్తా మిర్రర్ :: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుముల రేవంత్ రెడ్డి ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిపీసిసి మెంబర్ కెతావత్ బీల్యా నాయక్.. అనంతరం దేవరకొండ నియోజకవర్గం లోని పలు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా టీపీసిసి మెంబర్ కేతావత్ బీల్యా నాయక్ ఆధ్వర్యంలో పలు మండలాలు గ్రామాలలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ చేసి మిఠాయిలను పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రం లో రేవంత్ రెడ్డి సారథ్యం లో అధినాయకత్వం కలిసి పని చేస్తే కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రావడం ఖాయం అని, కాంగ్రెస్ హాయంలోనే ప్రజలకు న్యాయం జరిగింది అని,రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేవరకొండ ఖిల్లా పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తాం అన్నారు.. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వురే లక్ష్మన్, ఎండీఖలీల్, రామిని నాగేష్,ఇమ్రాన్,హరి నాయక్, మెతిరాం, శివ, రవి, మణి, అన్వర్, జీవన్, నాగార్జున,జైపాల్ నాయక్,యుత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో స్కాలర్షిప్ ఫీజు, రీయింబర్స్మెంట్ చెల్లించాలని యుఎస్ఎఫ్ఐ డిమాండ్




దేవరకొండ నవంబర్ 08 వార్త మిర్రర్ : పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్మెంట్స్ ని విడుదల చేయాలని యూ ఏస్ ఎఫ్ ఐ మండల అధ్యక్షులు మూనావత్ కోటేష్ నాయక్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ మండల నాయకుల సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా గత రెండు సం వత్సరాల నుంచి పెం డింగ్లో ఉన్న స్కాలర్షిప్లు, పీజు ప్రియంబర్స్మెంట్ నీ ప్రభుత్వం విడుదల చేయడం లేదని దీని ద్వారా విద్యార్థులు ఫీజులు కట్టలేని పరిస్థితిలో విద్యార్థులు ఉన్నారని, ప్రైవేటు కళాశాల లో విద్యార్థుల దగ్గర నుండి నేరుగా ఫీజులు వసూలు చేస్తున్నారని అంతేకాకుండా ప్రభుత్వ కళాశాలలో కూడా ఈ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోవడం ద్వారా విద్యార్థుల్లో దగ్గర్నుండి డబ్బులు వసూలు చే స్తూ విద్యార్థులను తీవ్రంగా ఇబ్బంది గురి చేస్తున్నారని వారు అన్నారు.. సకాలంలో స్కాలర్షిప్ ఫీజు, రీయింబర్స్మెంట్ రాకపోవడమే కారణంగా ఇలాంటి ఇబ్బందులకు విద్యార్థులు గురవుతున్నారని మరియు ప్రభుత్వ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇప్పటివరకు స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడం సిగ్గుచేటని అనేక మంది విద్యార్థులు ఫీజులు కట్టలేని పరిస్థితిలోనే ఉన్నారని, వారి వద్ద ఇలా ఫీజులు వసూలు చేయడం ద్వారా వాళ్ళు చదువుకు దూరం అవుతున్నారని, ఫీజులు కట్టలేని పరిస్థితిలో ఉన్నారు కాబట్టే వారు ప్రభుత్వం నుండి వచ్చే స్కాలర్షిప్ ల మీదనే చదువుకునే విద్యార్థులు అనేకమంది ఉన్నారని వారికి స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో విడుదల చేయకపోవడం ద్వారా వారి చదువులకు నష్టం జరుగుతుందని వారు తెలియజేశారు.. ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడాన్ని ఆసరాగా తీసుకొని విద్యార్థుల వద్ద ఆర్థికంగా ఫీజుల పేరిట దండుకుంటున్నారు అని వారు అన్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ ని సకాలంలో విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ మండల రమవత్ జగన్ నాయక్,మాసారం ప్రభు, యశ్వంత్,రమేష్ తదతరులు పాల్గొన్నారు..

## జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెమినార్




మిర్యాలగూడ వార్త మిర్రర్ : బేటి బచావో అనే చక్కటి నినాదాలు ఇస్తున్నటువంటి దేశ ప్రధాని అసలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే దిశగానే ప్రయత్నిస్తున్నారని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో మంగళవారం గిరిజన బాలికల సంక్షేమ గృహంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ జాతీయ నూతన విద్యా విధానం అమలు పరచడానికి వెనక ఉన్నటువంటి ముఖ్య ఆంతర్యం బాలికలకు విద్య కు దూరం చేసే విధానమే అని అన్నారు. దేశంలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడమే మీ లక్ష్యం అయితే కొఠారి కమిషన్ సిఫారసులను అమలు చేయాలని అన్నారు. ఈనాడు ప్రైవేటు విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగానే సమాజంలో బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుతున్నటువంటి ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడమే ధ్యేయంగా ఈ విద్యా విధానాన్ని అమలు చేస్తున్నటువంటి విధానాలను అడ్డుకుంటామని అందుకు విద్యార్థులు ఈ జాతీయ నూతన విద్యా విధానం లో ఉన్న ఆంతర్యాన్ని గ్రహించాలని అన్నారు. ఈ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని సమావేశంలో సంతకాలు సేకరించి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని అన్నారు. నేడు దేశంలో బాలికలకు మహిళలకు రక్షణ లేనటువంటి పరిస్థితి రక్షణ కల్పించాల్సిన బాధ్యత కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఉందని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలలో చదువుతున్నటువంటి బాలికలకు రక్షణ లేని పరిస్థితి ప్రైవేటు విద్యా సంస్థలలో ఉన్నదని అన్నారు. ప్రైవేటు విద్యా రంగంలో పర్యవేక్షణ లేకపోవడంతో విద్యాసంస్థల ఆగడాలకు అంతులేకుండా, తమ ఇష్టా సారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు . విద్యారంగాన్ని బలోపేతం చేసే విధంగా ప్రభుత్వ విధానాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్, ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి జగన్, తరుణ్, ఉపేందర్, ఆకాష్, స్వామి పాల్గొన్నారు.

## పట్టణ స్వర్ణకార రిలే నిరాహారదీక్షకి బిసి యువజన సంఘం నాయకుల సంఘీభావం

### తుమ్మనపెల్లి రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, బిసి యువజన సంఘం



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 08 : కార్పొరేట్ వ్యవస్థకు వ్యతరేకం గా కోరుట్ల పట్టణ స్వర్ణకార , వ్యాపార,కార్మిక యువజన సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా నేడు మంగళవారం రోజున రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో విశేష కృషి చేసిన విశ్వబ్రాహ్మ ణ ముద్దు బిడ్డలు మహనీయు లు ప్రొ కొత్త పెల్లి జయశంకర్ సార్ , కాసోజి శ్రీకాంతా చారి కానీ నేడు స్వరాష్ట్రములో స్వర్ణకారుల కుటుంబాలు చాలా దీనా వస్థలో ఉన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి స్వర్ణకారుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరంరాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహించి విశ్వకర్మ లకి విశ్వకర్మ బందు పథకాన్ని తక్షణమే అమలు చేయాలి కోరారు.ఇట్టి కార్యక్రమంలో బి సి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి షికారి గోపి కృష్ణ , బులియన్ మార్కెట్ మాజీ అధ్యక్షులు బిజ్జరపు చంద్రయ్య , విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి రంగయ్య పట్టణ స్వర్ణకార సంఘ అధ్యక్షులు ఇందూరి ప్రసాద్ , ప్రధాన కార్యదర్శి బిజ్జరపు చందు, శ్రీరాముల ప్రశాంత్ ,ఇందురి ఆనంద్, వ్యాపార సంఘం అధ్యక్షులు బిజ్జరపు పెద్దోళ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తోగిటీ రమేష్ ,గిన్నెల విద్యా సాగర్ కార్మిక యువజన సంఘం అధ్యక్షుడు దురిశెట్టి కరుణాకర్ ప్రధాన కార్యదర్శి కలికోట రాజు ,గిన్నెల శ్రీకాంత్, బిజ్జరపు రంజిత్ కుమార్, మండలోజి సురేష్ ,పబ్బోజి లవన్ ,ముడపెల్లి శ్రీనివాస్ ఏలేశ్వరం ప్రకాష్ ,ఇల్లెందుల శ్రీనివాస్ ,సుంకం విజయ్ , అనిల్ ,నవీన్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు విజేత ప్రభాకర్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తున్న అభిమానులు

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో విజయం సాధించిన టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఉమ్మడి నల్లగొండ జిల్లా టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేస్తున్నారు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తన నివాసంలో కలిసిన నీళ్ల లింగస్వామి గౌడ్ కలిశారు అనేకమంది టిఆర్ఎస్ నాయకులు గెలుపుపై హర్షం ప్రకటిస్తున్నారు

# వైభవంగా పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

### తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్

తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 8 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్కాజ్గిరి ఎంపీ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు గుజ్జుల మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల కొరకు పాటుపడుతున్న రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఇంకా ఉన్నత పదవులు చేపట్టాలని త్వరలో జరిగే శాసనసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించి తల్లి సోనియమ్మ రుణం తీర్చాలని తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుజ్జుల మహేష్ ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తలకొండపల్లి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పి సి సి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు





## జనగాంలో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

### నాతి బంగారు రాజు గౌడ్

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్: నారాయణపూర్ మండల జనగాం గ్రామంలో నాతి బంగారు రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బైకని సైదులు, నాతి రాజు,తండా మారయ్య, గడ్డం రవి,చుక్కా అనిల్, నేరడి నరసింహ, గడ్డం అంజయ్య, గూనల విజయ్, బెల్లంకొండ వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వార్త దినపత్రిక రిపోర్టర్ పుట్టినరోజు వేడుకలు

### ఐక్యత ఫౌండేషన్ సభ్యులు. చంద్రశేఖర్ కొండల్ రమేష్ నాయక్

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 8 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలంలో ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెల్దండ వార్త దిన పత్రిక రిపోర్టర్ రామకృష్ణ జన్మదినోత్సవం సందర్బంగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రమేశ్ నాయక్ కొండల్ యాదవ్.చంద్రశేఖర్. మల్లయ్య. జగన్. రమేష్ గౌడ్. తిరుపతి. రాహుల్ నాయక్. మహేష్. కార్యక్రమంలో తదితరులు ఉన్నారు



## కోరుట్ల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 08.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి అనుమల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కోరుట్ల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి. నేతృత్వంలోనే తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ గౌవ్నమెంట్ రావడం కాయనని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జన్మదిన వేడుకలలో సంభాషిస్తూ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు టౌన్ ప్రసిడెంట్ తిరుమల గంగాధర్. మండల ప్రసిడెంట్. కాంతం రాజాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ ప్రధాన కార్యదర్శి తుపాకుల రాజన్న ఎస్సీ సెల్ అధ్యక్షుడు పసుల కృష్ణ ప్రసాద్ కోరుట్ల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యం డి.రిజ్వాన్ పాషా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంజిరెడ్డి పట్టణ జాయింట్ సెక్రెటరీ ఎంబెరి సత్యనారాయణ పట్టణ కార్యదర్శి సహాయ వెంకటి పట్టణ కార్యదర్శి మేకల నరసయ్య యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ వాసం అజయ్ ఎండి. రిహన్.ఎండీ.సలీం ఎండీ.బారి ఎండి. అస్రార్.ఎండీ.ఫర్దిన్ ఎండీ.అయుబ్ తదితరులు పాల్గొన్నారు




## కోటినవదుర్గ మహిళా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షుగర్ టెస్టులు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 08 : కోరుట్ల కోటినవదుర్గ మహిళా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కోరుట్ల కల్లూరు రోడ్ కూరగాయల సమీక్రుత మార్కెట్ లో దాదాపు 50 మందికి షుగర్ టెస్టులు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఆడెపు కమల, సెక్రటరీ కనపర్తి రమ, కోశాధికారి వనపర్తి రమ్య, జోన్ చైర్మన్ చాప వందన, ఏ ఎన్.ఎం బుజ్జమ్మ, ఆశా వర్కర్ జ్యోతి పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 8 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ పంచాయతీ ఎం.డి.వజీర్ అలీ గత కొన్ని రోజులుగా ఆనారోగ్యంతో బాధపడుతూ రాత్రి మరణించడం జరిగింది విషయం గ్రామ ఉపసర్పంచ్ అజీజ్ ద్వారా తెలుసుకున్న ఉప్పల చరిత్రబుల్ ట్రస్ట్ ఛైర్మన్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి ఆత్మ శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించారు ఆలాగే దహన సంస్కారానికి తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3.000. రూపాయలు ఆర్థిక సాయం చేశారు గ్రామ ఉపసర్పంచ్ అజీజ్ 2000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు గ్రామ ఎంపీటీసీ మల్లెకిడి అంబాజీ1000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఎంపీటీసీ మల్లె కేడి అంబాజీ ఉప సర్పంచ్. అజీజ్ . నాయకులు ఎం. డి. మహమూద్, సి. లింగం యాదవ్, వద్దే రాజు, ఎండి షకీల్ పాల్గొన్నారు

## మానవత్వాన్ని చాటుకున్న దేవరకొండ ఆపద్బాంధవుడు పీసీసీ సభ్యులు : నేనావత్ కిషన్ నాయక్



దేవరకొండ నవంబర్ 08 వార్త మిర్రర్ : క్రికెటులో ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువకుడు, క్రీడాకారుడు ఉత్తమ క్రికెట్ ఇంగ్లీష్ ఉత్తమ కామెంటరీ.. ఆయన మహమ్మద్ జావిద్ హుస్సేన్ మరణం దేవరకొండ క్రీడా రంగానికి తీరని లోటని పీసీసీ సభ్యులు మరియు జాతీయ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ అన్నారు, మంగళవారం మహమ్మద్ జావిద్ హుస్సేన్ కుటుంబ సభ్యులను పరామర్శించి 50,000 రూపాయల ఆర్థిక సహాయంగా చెక్కును ఆయన అందించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనతో సుదీర్ఘకాలం నుండి సోదర భావంతో మెలిగేవాడని ఆయన మరణిస్తాడని ఇలాంటి పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదనిఆయనతెలిపారు.చిన్నవయసులోనే కుటుంబ సభ్యులకు, క్రీడాలోకానికి దూరమైన జావిద్ ఆశయాల కోసం క్రీడాకారులు పనిచేయాలని ఆయన తెలిపారు,ఆత్మీయ సంస్కరణ సభకు తాను భారత్ జోడో యాత్రలో ఉండడం వల్ల రాలేకపోయానని ఆయన తెలిపారు.జావిద్ హుస్సేన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు నాయక్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కేతవత్ శ్రీధర్ నాయక్, మహమ్మద్ కాజా,మోషిన్ షకీల్ చిత్రం రమేష్,అంకురి మల్లేష్, శివ కుమార్ తదతరులు పాల్గొన్నారు.



## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్ల పంపిణీ చేస్తూ టపాసులు పేల్చుతూ ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మందుగుల బాలకృష్ణ,ఎండి అక్బర్ అలీ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అందె నరేష్ యాదవ్,జక్కడి చంద్రారెడ్డి, ఏపూరి శివయ్య,దోతి మహేష్, చింతల లింగస్వామి,జక్కల శ్రీశైలం,మైలారం రాములు, వానమోని వెంకటేష్,చెక్క కిరణ్,మాదరగోని ఇంద్రపాల్, షేక్ గౌస్ పాషా,చెరుకుపల్లి శివ,దుర్గం వెంకటేష్,ఎండి ముసా ఖాన్ ,సీనియర్ నాయకులు రాస మల్ల యాదయ్య,ఏపూరి సతీష్ రాచకొండ రమేష్,చిలువేరు కృష్ణ ,రత్తుపల్లి యాదయ్య, బైకాన్ నరేందర్,ఎండి యూసుఫ్ ఖాన్, షేకనజీర్ కోర్ర జమ్లా,నేనావత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



## జోజి బాబు కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేసిన చింతకాయల వీరబాబు

హుజూర్ నగర్ నవంబర్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి : గరిడేపల్లి మండలం లోని సర్వారం గ్రామానికి చెందిన కస్తాల జోజి బాబు అకస్మాత్తుగా మరణించడంతో తమ కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులలో ఉన్న విషయాన్ని గమనించిన చింతకాయల వీరబాబు వెంటనే ఆ కుటుంబానికి తన వంతుగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో బరిగల మట్టపల్లి రాపోలు చంటి, బరిగల పాపారావు, భీమ పొంగు రవి, బరిగల మంగయ్య రుద్ర పొంగుమధు తదితరులు పాల్గొన్నారు



## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 8 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీ జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దుద్దు శ్రీశైలం పొలంలో విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందింది విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ పారంనికు ఏ విధమైన జాగ్రత్తలు పెట్టనందుకే ఇలా జరిగిందని జంగా రెడ్డిపల్లి గ్రామస్తులు తెలియపరిచారు

# నూతన పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 08 : ప్రపంచంలోనే అత్యున్నత ప్రజాస్వామ్య దేశమైన భారత దేశానికి రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహేబ్ బి ఆర్ అంబేద్కర్ కు గౌరవంగా నూతన పార్లమెంట్ భవనానికి ఆయన పేరు పెట్టాలని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మెట్ పల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాసంఘాల జెఎసి, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ఆద్వర్యంలో నియోజకవర్గం మరియు జిల్లా నాయకులు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని ఈనెల 28,29 న ఏర్పాటు చేసిన ఛలో డిల్లీ మహాధర్నా కరపత్రాలను సంఘ నాయకులతో కలిసి ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ జెఎసి జిల్లా అధ్యక్షులు బొనగిరి మల్లారెడ్డి, టిఎవైఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెవులమద్ది వినోద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.రాజయ్య,కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు సుతారి రాజేందర్, మెట్పల్లి డివిజన్ అధ్యక్షులు మ్యాకల శివ, తెడ్డు బాలరాజు నాయకులు పెద్దిరెడ్డి లక్ష్మణ్,మగ్గిడి బాబు,రాగుల రాజేందర్, దామ సురేష్, బంగారు రాజేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.





## ఓటర్లని ఆకట్టుకోలేని నారాయణపురం టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ ప్రతినిధి: సంస్థాన్ నారాయణపురం గ్రామంలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఎంపీపీ, సర్పంచ్, సింగిల్ విండో చైర్మన్, మిత్రపక్ష ఎంపీటీసీ, తెలంగాణ రాష్ట్ర సమితి జిల్లా నాయకులు విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ఉన్న నారాయణపురంలో మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటర్లని ఆకట్టుకోలేక పోయారు. ప్రత్యర్థి బిజెపి చేతులో చిత్తయిపోయారు. ఇది గ్రామ ప్రజల మాట రాజకీయ విశ్లేషకుల మాట నారాయణపూర్ లో టిఆర్ఎస్ ప్రచారంలో ఒక మంత్రి ఒక ఎమ్మెల్యే 50 మంది వారి అనుచర గణం. ప్రచారం చేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రెండుసార్లు రోడ్షోలు చేసిన. ఫలితం సున్నా ఈ విషయాన్ని తట్టుకోలేకపోతున్న టిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు. ఇకపై నారాయణపురం టిఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు ఏంటి అనేది ప్రశ్నార్థకంగా మారింది.



## డాక్టర్ రవి నాయక్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

డిండి నవంబర్ 08 వార్త మిర్రర్ : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు డిండి మండలం చెరుకుపల్లి పడమటి తండాలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు,కార్యకర్తలు సీనియర్, నాయకుల ఆధ్వర్యంలో పిసిసి మెంబర్ డాక్టర్ రవి నాయక్ ఏర్పాటుచేసిన భారీ కేకును కట్ చేసి మిఠాయిలను పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కొడంగల్ ముద్దు బిడ్డ రేవంత్ నేటి యువతకు ఆదర్శంభవిషత్తు తరాలకి ఆశ కిరణం సూర్యుడు ఉదయిచే అప్పటి నుంచి అస్తమించే వరకు ప్రజలే ధ్యాసగా అలుపెరుగని పోరాటం చేస్తున్న,తెలంగాణ ప్రజల అభిమాన నాయకుడు,తెలంగాణ టీపీసీసీ అధ్యక్షులు మల్కాజగిరి ఎంపి ఏనుముల రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్ సుమిత్ రెడ్డి, సోష్ కానీ చిన్న శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మాణిక్యమ్మ, మాజీ ఉపసర్పంచ్ రవి నాయక్, మాజీ ఎంపిటిసి తిరుపతయ్య, శంకర్ నాయక్,కేతావత్ హన్మ నాయక్, రమేష్, పత్య, బోడ, పాండు, మున్య, శివ, సిద్దు, నాగరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నిరంగాల్లో అగ్రవర్ణ అవకాశాలను 10 శాతానికి పరిమితం చేయగలరా ?...దాసు సురేశ్



రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 08 : ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ లను చట్టబద్ధం చేస్తూ సుప్రీమ్ కోర్ట్ వెలువడించిన తీర్పును నిరసిస్తూ బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేశ్ తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు.. దేశం లో రాజకీయ , వాణిజ్య , వ్యాపార రంగాల్లో అగ్రవర్ణ అవకాశాలను 10 శాతానికి మాత్రమే పరిమితం చేయగలరా అని దేశ అత్యున్నత న్యాయస్థాన్ని దాసు సురేశ్ అప్పీల్ చేశారు.. దేశ న్యాయ , పార్లమెంటు వ్యవస్థలో బీసీలు సరైన జనాభా నిష్పత్తి లో లేకపోవడం వల్లనే ఇటువంటి చారిత్రాత్మక తప్పిదాలు సంభవిస్తున్నాయని తెలంగాణాలో అగ్రవర్ణాల జనాభా 7శాతం ఉండగా ఇతర రాష్ట్రాలలో వీరి జనాభా 10 శాతంలోపే ఉంటుందని,10 శాతం జనాభా కూడా లేని అగ్రవర్ణ సమాజంలో 10 శాతం పేదలు ఎలా ఉంటారో సుప్రీం కోర్టు న్యాయమూర్తులు ఒకసారి పునరాలోచన చేయాలని పేర్కొన్నారు. గడచిన 75 సంత్సరాలుగా దేశంలో 56 శాతం ఉన్న బీసీలకు నేటికీ అసెంబ్లీ, పార్లమెంటులో వారి జనాభాకు సరితూగే ప్రాతినిధ్యం లేకపోయినా పట్టించుకోని న్యాయ స్థానాలు అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజ్వేషన్లు సహేతుకమే అంటూ ఏకపక్ష తీర్పును వెలువడించడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు రేజర్వేషన్లు 50 శాతం మించ కూడదని గతంలో సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పును ఉల్లంఘించారన్నారు ఒకవేళ అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజ్వేషన్లను తప్పక కావాలంటే దేశ ఆర్థిక వనరులలో భూభాగంలో కాంట్రాక్టులులో,కేంద్ర రాష్ట్రప్రభుత్వ ఉద్యోగాలలో రాజకీయాలలో భూమిపై హక్కులలో వారిని కేవలం 10 శాతానికి పరిమితం చేసే సాహసాన్ని పార్లమెంటు, సుప్రీమ్ కోర్టు చేయగలవా అని ప్రశ్నించారు..



భువనగిరి నవంబర్ 8 వార్త మిర్రర్ : రాయిపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి గ్రామానికి చెందిన కోర్కొప్పుల సహస్ర తండ్రి సుధాకర్ (8 ) అనే బాలిక మృతి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారిస్తున్న పోలీసులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులు, బంధువులు, స్థానికులు




## "ప్రీ స్పోర్ట్స్ మీట్" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

జీడిమెట్ల, వార్త మిర్రర్ నవంబర్ 08 : ఫిట్నెస్ పై అవగాహన కల్పిస్తూ 'ఫిట్టెస్ట్ ఆఫ్ తెలంగాణ' అనే పేరుతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్నాచ్ ఫిట్నెస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న "ప్రీ స్పోర్ట్స్ మీట్"లో భాగంగా ఆదివారం జీడిమెట్ల గ్రామంలోని టీఎన్ఆర్ గార్డెన్స్ లో ఉదయం 8:00 గంటల నుండి నిర్వహించనున్న కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరు కావాలని స్నాచ్ ఫిట్నెస్ వారు ఈరోజు ఎమ్మెల్యే ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఫిట్నెస్ పై దృష్టి సారించాలన్నారు. ఆరోగ్యకరమైన జీవనం వైపు యువత అడుగులు వేయాలన్నారు. స్నాచ్ ఫిట్నెస్ వారు చేపడుతున్న "ప్రీ స్పోర్ట్స్ మీట్"లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోచ్ సతీష్ గౌడ్ పాల్గొన్నారు.



## శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటాం టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 08 : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల ఆంధ్రజ్యోతి రిపోర్టర్, యూనియన్ క్రియాశీలక కార్యకర్త కొల్పుల శ్రీనివాస్ కుటుంబానికి తమ సంఘం అండగా ఉంటుందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.విరాహత్ అలీ అన్నారు. టీయూడబ్ల్యూజే సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రంగాచారీతో కలసి దౌల్తాబాద్ మండలం దొమ్మాటలో కొల్పుల శ్రీనివాస్ కుటుంబానికి గజ్వేల్ ప్రెస్ క్లబ్, గజ్వేల్ జర్నలిస్టు కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కొల్పుల శ్రీనివాస్ మృతి చెందడం భాధాకరమని, వారి కుటుంబానికి యూనియన్ తరపున, ప్రెస్ క్లబ్ తరపున పూర్తి స్థాయిలో అండగా ఉంటామని భరోసా కల్పించారు. వారితో గజ్వేల్ జర్నలిస్టు కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సురేందర్, ప్రధాన కార్యదర్శి మధుసూదనరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు జమీల్, నాగవెంకట్ రెడ్డి, బాల్ నర్సయ్య, మచ్చ నర్సింహులు, కిరణ్, మహేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ పూజిత వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



## బాచుపల్లి ఫ్లై ఓవర్, రోడ్డు వెడల్పు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

నిజాంపేట్,వార్త మిర్రర్ నవంబర్ 08 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి చౌరస్తా వద్ద హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో సుమారు రూ.180 కోట్లతో చేపడుతున్న ఫ్లై ఓవర్ పనులు, రోడ్డు వెడల్పు పనులను ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ స్థానిక మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి మరియు హెచ్ఎండిఏ, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ మేరకు ప్రజల రాకపోకలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డిఈఈ వేణుగోపాల్ రావు, ఏఈఈ రమేష్, స్థానిక కమిషనర్ వంశీకృష్ణ మరియు అధికారులు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ కోసం జరిగే సమావేశానికి రావాల్సిందిగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కి ఆహ్వానం

శంభీపూర్, వార్త మిర్రర్ నవంబర్ 08 : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ బయో డీజీల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ అఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ ప్రతినిధులు ఈరోజు శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 13వ తేదీన నగరంలోని హరిహర కళా భవన్ లో పర్యావరణ పరిరక్షణ కోసం జరిగే సమావేశానికి రావాల్సి ందిగా ఎమ్మెల్సీ ని కోరి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షులు లింగంపల్లి చంద్రశేఖర్, రాష్ట్ర అధ్యక్షులు గందమాల యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం గంగరాజు, ఉపాధ్యక్షులు ఎ. వేణుగోపాల్, కార్యదర్శి రాములు, శ్రీనివాస్, జి. దాసు, ఎం. రాజు, పి. చారీ, ఆర్. రాజు పాల్గొన్నారు.

# బాచుపల్లిలో రూ.42 కోట్లతో చేపడుతున్న ఎస్.ఎన్.డి.పి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే కేపి వివేకానంద్

నిజాంపేట్, వార్త మిర్రర్ నవంబర్ 08 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ బాచుపల్లి కౌసల్య కాలనీలో ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ స్థానిక మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి , కమిషనర్ వంశీకృష్ణ, డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ తో కలిసి పర్యటించారు. ఈ మేరకు సుమారు రూ.42 కోట్లతో కేజీఎం ఎంక్లేవ్ నుండి కోకాకోలా కంపెనీ వరకు కౌసల్య కాలనీ మీదుగా జరుగుతున్న ఎస్.ఎన్.డి.పి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అదే విధంగా ఇతర సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. నాలా నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. తక్షణమే అక్కడే ఉన్న అధికారులకు పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలని ఎమ్మెల్యే గారు ఆదేశించారు. అదే విధంగా మిగిలిన లైబ్రరీ భవనం పనులు కూడా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎన్.డి.పి ఎస్ఈ ఆనంద్, ఈఈ నారాయణ, డిఈ నళిని, ఏఈ నాగరాజు మరియు మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



## "స్వయం ఆధారిత రైతు జాగృతి యాత్ర అభినందనీయం" : ఎమ్మెల్యే కేపి వివేకానంద్



షాపూర్ నగర్, వార్త మిర్రర్ నవంబర్ 08 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ కు చెందిన బ్రహ్మకుమారీస్ ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం యొక్క అనుబంధితమైన వ్యవసాయ గ్రామీణాభివృద్ధి విభాగం (రాజయోగ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్) వారు రైతులలో ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని, సద్భావన వంటి ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తూ స్వర్ణిమ భారత నిర్మాణము కొరకు, గోకుల గ్రామ నిర్మాణమునకు కృతనిశ్చయులై "స్వయం ఆధారిత రైతు జాగృతి యాత్రను" కొనసాగిస్తున్న వివరాలను బ్రహ్మకుమారిస్ ఎమ్మెల్యే కి వివరించారు. ఈ యాత్రలో జీవ రసాయన మరియు యోగ వ్యవసాయ పద్ధతుల వలన కలిగే లాభాలు వాటి విధివిధానాల శాస్త్రీయతను వారు రైతులకు వివరిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులే మన దేశానికి వెన్నెముక లాంటివారని, ఇంతటి గొప్ప ఉద్దేశ్యముతో రైతు జాగృతి యాత్రను కొనసాగించడం పట్ల అభినందనలు తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 08 : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు 40 మంది లబ్దిదారులకు రూ.18.51 ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శంభీపూర్ లోని కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ సార్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ రఫీ, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పోరాటలతోనే సమస్యల పరిష్కారం

## జేబు సంఘాలతో ఒరిగేది ఏమి లేదు జిల్లా జర్నలిస్ట్ సంఘం మేడ్చల్ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు



మల్కాజ్ గిరి, వార్త మిర్రర్ నవంబర్ 08 : జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పోరాటమే ఏకైక మార్గమని ప్రభుత్వ తమ జేబులో ఉందని చెప్పుకునే సంఘాలతో ఒరిగేది ఏమీ లేదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీద బాలరాజు స్పష్టం చేశారు. మంగళవారం మల్కాజ్ గిరి నియోజకవర్గం టీయూడబ్ల్యూజే కార్యవర్గ సమావేశం పంజాబీ కమిటీ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కొందరు జర్నలిస్టులను తమ సంఘంతోనే జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందుతాయని, తమది ప్రభుత్వం జేబు సంఘం అని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆ సంఘం నాయకులు చెప్పినట్లే ప్రభుత్వం వింటే జర్నలిస్టుల సమస్యలను ఇట్టే పరిష్కరించవచ్చు కదా అని ప్రశ్నించారు. ఏమి సాదించారో చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారం తో గందరగోళం సృష్టంచవద్దని హితావు పలికారు. తమ సంఘం జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. మల్కాజ్గిరి ప్రాంతంలో నెలకొన్న జర్నలిస్ట్ సమస్యలను స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రధానంగా ఆరోగ్య భద్రత విషయంలో జర్నలిస్ట్ కుటుంబాలకు ప్రైవేట్ హెల్త్ స్కీములను అందించేందుకు ఎమ్మెల్యే ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు జర్నలిస్టుల కు అందేలా కృషి చేస్తుందన్నారు,. నియోజకవర్గం లో ఎలాంటి సమస్య వచ్చిన తాను ముందుండి పరిష్కారం కు పోరాటం చేస్తానన్నారు. జిల్లా జర్నలిస్ట్ ల కోసం ముచువల్ కో ఆపరేటివ్ సొసైటీ ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సొసైటీ ద్వారా జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. సమస్యల పరిష్కారానికి అందరూ సమిష్టి గ ఉంటేనే సాధ్యపడుతుందన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి పలు తీర్మాణాలు చేయడంతో పాటు కమిటీలను నియమించడం జరిగింది. కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు మోతే వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కోశాధికారి బిక్షపతి, మల్కాజ్ గిరి అధ్యక్షులు బాలాజీ, కార్యదర్శి, మధుసూదన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, కార్యనిర్వాహక కార్యదర్శులు ప్రసాద్, రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మాధవ రాయుడు, మహేష్, ఆల్వాల్ ప్రెస్ క్లబ్, మల్కాజ్ గిరి ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ త్రిలింగేశ్వర స్వామి అభిషేకము రుద్రాభిషేకములు జరుపుటకు ఘనంగా ఏర్పాటు తాజ్పూర్ సర్పంచ్ బొమ్మరపు సురేష్

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ త్రిలింగేశ్వర స్వామి దేవాలయంలో జరుగు అభిషేకము రుద్రాభిషేకము పలు పూజా కార్యక్రమాలు జరుగును . ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి వనిత దంపతులు వచ్చేస్తున్నారు ఆలయంలో జరుగు పలు కార్యక్రమాలను. ర్యాకల శ్రీనివాస్ తా జ్పూర్ ఉపసర్పంచ్ సంతోష ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి ఈ కార్యక్ర మానికి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాప్రతినిధులు భక్తులు తాజ్పూర్ గ్రామ ప్రజలు భక్తజనం పాల్గొంటారు.



# నకిలీ పత్రాలతో ఉద్యోగం పొందిన టెకీలపై యాక్సెంచర్ వేటు

తమ నియామక ప్రక్రియలో నకిలీ ఎక్స్‌పీరియన్స్ లెటర్స్‌ను అందించి కంపెనీని తప్పుదారి పట్టించిన ఉద్యోగులపై ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ యాక్సెంచర్ వేటు వేసింది. కంపెనీలో ఉద్యోగం పొందేందుకు నకిలీ ఎక్స్‌పీరియన్స్ లెటర్, ఇతర తప్పుడు పత్రాలను సమర్పించిన ఉద్యోగులను తొలగించామని యాక్సెంచర్ పేర్కొంది. తాము కఠిన వాణిజ్య నైతిక విలువలను అనుసరిస్తామని, వీటికి అనుగుణంగా వ్యవహరించని వారిని ఉపేక్షించబోమని యాక్సెంచర్ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది.భారత్‌లో యాక్సెంచర్ ఉద్యోగం కోసం తప్పుడు కంపెనీల నుంచి కొందరు నకిలీ ఎంప్లాయ్‌మెంట్ లెటర్స్, నకిలీ పత్రాలను సమర్పించిన విషయం తమ దృష్టికి వచ్చిందని, తమ క్లైంట్లకు సేవలందించే క్రమంలో ఆ సామర్ధ్యంపై ఎలాంటి ప్రభావం పడకుండా ఉండేందుకు చర్యలు చేపట్టామని తెలిపింది. యాక్సెంచర్‌లో జాబ్ నిమిత్తం కొందరు వ్యక్తులు, నిర్ధిష్ట ఎంప్లాయ్‌మెంట్ ఏజెన్సీలు ప్రజలను డబ్బు అడుగుతున్నట్టు తమకు సమాచారం అందిందని పేర్కొంది.యాక్సెంచర్‌లో ఉద్యోగం ఇచ్చే క్రమంలో డబ్బు వసూలు చేయాలని తాము ఏ సంస్థకు, వ్యక్తికి అధికారం ఇవ్వలేదని తేల్చిచెప్పింది. నకిలీ జాబ్ ఆఫర్ల పట్ల అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని బ్లాగ్ పోస్ట్‌లో యాక్సెంచర్ హెచ్చరించింది. రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో ఏ దశలోనూ తాము ఫీజు వసూలు చేయబోమని పేర్కొంది. యాక్సెంచర్‌లో జాబ్ కోసం ఏ ఒక్కరూ డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని కంపెనీ స్పష్టం చేసింది.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038